Regd. No. H 18

విడిప్రతి 0-30 పై.

3-10-69 శుక్రవారం

ఎలక్ట్రిక్ రీ-వైండింగు & రిపేరింగు సెక్షను తిరిగి ప్రారంభించినామని తెల్పుటకు సంతసించుచున్నాము.

భవాని ఎలక్ట్రిక్ మెకానికల్ ఇండస్ట్రియల్ వర్క్సు

(వినాయక సినిమా కాంపౌండులో)

ట్రంకురోడ్డు — నెల్లూరు

ఫోను: 459.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 40

4-10-69 శనివారంనుండి

నెల్లూరు శ్రీ లీలామహల్ లో

ది గ్రేట్

డైమండ్ రాబరి

ఈ చిత్రం చివరి రహస్యాన్ని మాత్రం చెప్పకండి.

గూఢచారి కలర్ చిత్రం — సినిమాస్కోప్

చారిత్రకాంశాలు

# నెల్లూరుజిల్లాలో గాంధీజీచేసిన ఐదు పర్యటనలు

గాంధీజీతో నెల్లూరుకు పెద్ద బాంధవ్యమేవుంది. గాంధీగారు నెల్లూరుకు మొత్తం ఐదుసార్లు వచ్చారు. సత్తా కల్గిన రచయిత ఎవరైనా పూనుకోవాలేగానీ— ఈ ఐదు పర్యటనలను గూర్చి వొక పెద్ద చరిత్రగ్రంథమే వ్రాయవచ్చును.

గాంధీగారి ఈ నెల్లూరు పర్యటనలను గూర్చి వివరంగా చెప్పుకోవాలంటే చాలా సమయం కొన్ని వారాలే పడ్తుంది. ముందు వీటిని గూర్చి స్థూలంగా చెప్పుకుందాం. తర్వాత వివరాలకు వెళ్దాం.

గాంధీగారుగారు నెల్లూరుకు మొదటి సారిగా 1915 లో వచ్చారు. అంటే 54 ఏళ్ల వెనక్కు వెళ్లాలి. దక్షిణాఫ్రికా సత్యాగ్రహానంతరం భారతదేశ పర్యటనచేస్తూ ప్రసంగంగా యిక్కడికొచ్చారు. అప్పటికింకా గాంధీజీ 'మహాత్మా'కాలేదు. భారత రాజకీయ రంగంలో ప్రత్యక్షంగా ప్రవేశించలేదు. దక్షిణాఫ్రికాలో 'భారతీయ ప్రాభవం'చాటివచ్చిన 35ఏళ్ల విశిష్టయువకుడుగానే పరిగణించబడుతున్నాడు.

ఇంతకూ ఆయన అప్పుడు నెల్లూరు ఎందుకొచ్చినట్లు? 1915 మేనెల 4, 5, 6 తేదుల్లో నెల్లూరు టౌనుహాల్లో జరిగిన మద్రాసు ప్రొవిన్షియల్ కాన్ఫరెన్సు (మద్రాసురాష్ట్రీయ రాజకీయ మహాసభ) లో పాల్గొనేందుకుగాను వచ్చారు.

అప్పుడు గాంధీగారు నెల్లూర్లో ఎక్కడ బసచేసినట్లు? ఈరోజుల్లో మన బడాబడా రాజకీయనాయకులు, మంత్రులు ఎవరెవరి బంగళాల్లో బసచేస్తుందేది మనం చూస్తూనే వున్నాం, అందువల్ల అప్పటి ఈ గాంధీ నెల్లూరు బసనుగూర్చి వుత్పన్నమైన ప్రశ్న సమంజసమైనదే అనుకొంటాను.

"మహాత్ముని ఆంధ్రదేశ సంచారం" అనే 'ఆంధ్రగ్రంథమాల' వారిగ్రంథంలో ఈ నెల్లూరు ప్రథమరాకనుగూర్చి మనకు ఈక్రింది వివరాలు దొరుకుతాయి:

"మహాత్ముని ఆంధ్రదేశ తొలిరాక నెల్లూరులో చెన్నరాష్ట్రీయ కాంగ్రెస్ మహాసభల సమయంలోనే. అక్కడ ఆంధ్రమిత్రులు కొందరు వారిని బసలో దర్శించబోవగా యీ వచ్చినవారిని చూచ్చాంత

—తరువ 12 వ పేజీలో

నెల్లూరు జిల్లా పౌరులకు హెచ్చరిక

ఇమిటేషన్ ప్రకటనలను నమ్మవద్దు.

మఫత్‌లాల్ గ్రూపుమిల్లులవారిచే అనుమతించబడిన

★★★★ "షో రూము" ★★★★

నెల్లూరులో ఆంధ్రాబ్యాంకు ప్రక్కనవున్న ఒక్కటిమాత్రమేనని గ్రహించండి — మీరు దృఢపరచుకొనాలంటే


MAFATLAL GROUP OF MILLS,
679, Govindchowk,
M. J. Market, BOMBAY-2.

వారలకు వ్రాసి సంప్రతించండి — నిర్ణయించుకోండి.

అబద్ధపు ప్రచారములనుండి మోసపోకండి.

యిచ్చటనే మఫత్‌లాల్ గ్రూపుమిల్లులవారి 11 మిల్లులలో తయారుకాబడిన అధునాతనమైన సమస్త వస్త్రములు మిల్లురేట్లకు లభించును.

అపూర్వ రిటైలర్స్ తొండెపు బ్రదర్స్.



# బాపూ

★★★ 'రసిక్' ★★★

నగరం నడిబొడ్డున నడిరేతిరి తలుపుకొట్టి
స్త్రీహత్యలు, శిశుహత్యలు సరసరమని
చేసేస్తున్నవాడు,

రాముడనీ రహీముడనీ మతంపేరిట
రచ్చబండలపై రక్తపుటేరుల్ని పారిస్తున్నవాడు,
అంటరానివాళ్లంటూ అంక్షలుపెట్టి
కంబానికి కట్టివేసి కాల్చికతింటున్నవాడు,
పచ్చనోట్లతో పల్లెజనుల ఓట్లు దోచేసుకుని
కోట్లకుకోట్లు కోటలో దాచేసుకుంటున్నవాడు,
భాషకోసం, భూమికోసం, నదులకోసం
కీచులాడుకొని
అన్నదమ్ములనే హతమార్చివేస్తున్నవాడు,
కడుపునిండా కల్లుతాగి కైపెక్కి మిగిలిన
కష్టార్జితాన్ని
లాటరీలకు వెచ్చించి లక్షలకై ఆర్రులు
చాస్తున్నవాడు,

అన్నను చిత్రవధకు చెల్లెలిని మానభంగానికీ
మంచినీళ్లప్రాయంగా గురిచేస్తున్నవాడు,
అసత్యాన్ని సత్యంగా హింసనహింసగా
చెలామణీ చేయిస్తున్నవాడు,

చట్టాన్ని చుట్టలుచుట్టుకొని నిప్పంటించి
గుప్పుగుప్పుమంటూ పొగపీలుస్తున్నవాడు,
చదువులకని వెళ్లి గురువులనే చావబాది
బల్లాబస్సులూ సర్వమూ భస్మంగావిస్తున్నవాడు,
స్వార్థం నెత్తికెక్కి వైతక్కలాడిస్తుంటే
పాటివాళ్ల కాటకొల్పి సఫాచేస్తున్నవాడు,
గద్దెపైన కూచొని కళ్లుమూసుకపోయి
గద్దలా ప్రజల రక్తమాంసాలు భక్షిస్తున్నవాడు,

వీడు,
ఈనీచుడు,

—తరువ 7 వ పేజీలో

పసిరికలు -
- కామెర్లు
తయారుచేయబడును
•
శ్రీయుత పి. రామయ్యంగారు,
రంగనాయకులపేట—నెల్లూరు

## వేలం నోటీసు

కావలి కోఆపరేటివ్ హౌసుబిల్డింగు సొసైటీ లిమిటెడ్ నెం. బి 296, కావలి—వాది. రేవూరు సీతారామయ్య —ప్రతివాది.

16-10-1969 తేది పగలు 11 గంటలకు రేవూరు సీతారామయ్య గారలాకు ఈ క్రింది షెడ్యూలుదాఖలా మిద్దెయిల్లు, స్థలమును కోఆపరేటివ్ సేల్ ఆఫీసరు కావలి కోఆపరేటివ్ హౌసుబిల్డింగు సొసైటీ ఆఫీసు వద్ద బహిరంగవేలము వేయుదురు. కొనదలచినవారు పాటపెట్టవచ్చును.

—: స్థిరాస్తి వివరము :—

[తూ] జంగా సుబ్రహ్మణ్యం స్థలం. [ద] కళ్యే సుబ్రహ్మణ్యంగారి స్థలం [ప] కళ్యే సుబ్రహ్మణ్యం స్థలం కొంతవరకు, టి. సుబ్బారావు స్థలం కొంతవరకు [ఉ] సర్కారు వీధి. ఈ హద్దులలోని 25 అం. స్థలము మిద్దెయిల్లు.

—వై. పి. ఆల్వారుశెట్టి, ప్రెసిడెంటు.

## వేలం నోటీసు

కావలి కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్‌సొసైటి లిమిటెడ్ నెం. బి 296, కావలి —వాది. తల్లపనేని పెరుమాళ్లనాయుడు—ప్రతివాది

16-10-69 తేది పగలు 2 గంటలకు తల్లపనేని పెరుమాళ్లనాయుడు గారలాకు ఈ క్రింది షెడ్యూలుదాఖలా బేసుమెంటు స్థలమును కోఆపరేటివ్ సేల్ ఆఫీసరు కావలి కోఆపరేటివ్ హౌస్‌బిల్డింగుసొసైటి ఆఫీసువద్ద బహిరంగవేలము వేయుదురు. కావలసినవారు పాటలో పాల్గొనవచ్చును.

—: స్థిరాస్తి వివరము :—

నెల్లూరుజిల్లా, కావలి మున్సిపాలిటి బిట్ II లో సర్వే నెం. 1992-2ఎ, 1993/1, 1994/2, 1995/2, 1996/2బి లో య 10-17 సెంట్లలోని 58 అం. స్థలము. బేసుమెంటు హద్దులు:- [తూ] రోడ్డు [ద] గంగినేని కొండపనాయుడు నెం. 17 ప్లాటు [ప] నెం. 5 బిల్డింగ్ సొసైటీప్లాటు [ఉ] నెం. సి 15 రుగల హౌస్‌బిల్డింగ్ సొసైటీ ప్లాటు పైహద్దుల లోని 58 అం. స్థలము అందులోని బేసుమెంటు.

—వై. పి. ఆల్వారుశెట్టి, ప్రెసిడెంటు.

## బాపట్ల డి॥ ము॥ కోర్టులో
## E. P. No. 511 of 1967.

గుంటూరు సబుకోర్టుఫైల్: Sc. 412/63 మానేపల్లి బసవపున్నయ్య —డి. హో. కోళ్ళవూడి రామకోటేశ్వర్రావు —జె డి. —1-వ ప్రతివాది.

1-వ ప్రతివాది గారలాకు యీ క్రింది షెడ్యూలాస్తి పై కోర్టువారిచే 17-11-69 తేదిన బహిరంగంగా వేలం జరుపబడును.

షెడ్యూలు:- గుంటూరు డి. బాపట్ల సబు రి. లో చేరిన మరుప్రోలువారిపాలెం గ్రామం గారలాకు నె. 616 రు పట్టా డి. నె 352/2 రు, య 11-58 ట్లలో 2-02 సెంట్ల భూమికి హద్దులు:- [ద] ఆకోది రాఘవుల భూమి [తూ] నక్కల గంగయ్య భూమి, [ప] కోతి వెంకటస్వామి భూమి, [ఉ] కోతి వెంకటస్వామి వగైరాల భూమి. యీ హద్దుల మధ్య య. 2-02 సెంట్లు. (0-80 . 94) శేరీ గర్వభూమిన్ని అందులోని నానా జాతి వృక్షములతోసహా.

అమినా విలువ రూ 2500/-

—యస్. రామచంద్రరావు.
వాది అడ్వకేటు.

జమీన్ రైతు
శ్రీ సౌమ్య భాద్రపద బహుళ అష్టమి శుక్రవారం 3-10-1969

# గాంధీజీ

గాంధీజీపేరు ఈ అక్టోబరు 2 తేది మరింత మార్మోగిపోయింది. ప్రతి అక్టోబరు 2 తేది గాంధీజీ స్మరణ జరుగుతుంది. ఈ 2 తేది ఆయన నూరవ జన్మదినోత్సవం కాబట్టి భారీఎత్తున జరిగింది. జరిగింది అనడంకంటే, జరపబడింది అనడమే ఉచితం. ఈ అక్టోబరు 2 తేది ఒక్క రోజేకాదు, గత అక్టోబరు 2 తేది నుండి గాంధీ శతజయంతి వత్సరంగా పరిగణించి, నిత్యం గాంధీజీపేరు వినిపించడం జరుగుతుండినది. ఆ మహనీయుణ్ణి అనుసరించలేక పోయినా, ఆయన బోధనలనుగూర్చి ప్రచారం చేయడమైనా మంచిదేననిపించింది.

గాంధీజీ వెంట నడచినవాళ్ళు, ఆయన పేరుతోనే ప్రఖ్యాతులైనవాళ్ళు, ఆయనను విన్నవాళ్ళు, ఆయనను చూచినవాళ్ళు ఈనాడు ఎక్కువగానే వున్నారు. ఇక ఒకటిరెండు దశాబ్దాలు గడిస్తే గాంధీజీని చూచినవారుకూడా అరుదైపోవచ్చు. విషాదకరమైన విషయం ఎక్కడంటే; గాంధీజీ ప్రబోధాలతో, గాంధీజీ పుద్యమాలతో, గాంధీజీ వుపన్యాసాలతో గాంధీజీ దర్శనాలతో పులకాంకితులైనవారు, సమ్మోహితులైనవారు, ప్రఖ్యాతులైనవారు, తరించినవారే— గాంధీజీ పేరుమాత్రం గుర్తుపెట్టుకొని, గాంధీజీ జీవిత విలువలను విస్మరించడమనేదే విషాదకరమైన విషయం. ఈ పాపమంతా చూడనొల్లకనేమో, బాపూ, స్వాతంత్ర్య ఖానూదయంతో కానూఅస్తమించాడు.


కాని గాంధీజీ ఈనాటివరకు బ్రతికివుంటే ఎంత బాగుండు ననిపిస్తుంది. తన అనుయాయుల అక్రమవర్తనలు ఆయన హృదయాన్ని బాధించివుండవచ్చు; నైతికంగా పతనమైపోయిన జాతి జీవనం ఆయన మనసును కలచివేసి వుండవచ్చు. పెచ్చుపెరిగిపోయిన అక్రమాలు, అధర్మాలు, అసత్యాలు, మతకుల ప్రాంతీయ ద్వేషాలు, స్వార్థపరత్వాలు, మనుషుల రాక్షసత్వాలు అన్నీ ఆయనకు చిత్తసంక్షోభాన్ని కల్గించి వుండవచ్చు. కాని ఆయన బ్రతికివుంటే, ఆయన నిత్యం మాట్లాడుతుంటే, ఆయన ప్రజలమధ్య తిరుగుతుంటే ప్రజాసేవకులమని చెప్పుకొని, గాంధీజీ శిష్యులమని చెప్పుకొని విద్రోహాలకు పూనుకోడానికి ఎవ్వరికీ సాహసముండేదికాదు. గాంధీజీ సజీవులై వుంటే మన కాంగ్రెస్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగానే, మన కాంగ్రెస్‌వాదులకు వ్యతిరేకంగానే ఎన్ని సత్యాగ్రహాలు ఎన్ని ప్రాయోపవేశాలు జరిపి వుండేవారా అనిపిస్తుంది. స్వాతంత్ర్య సాధనకు బ్రిటిష్ ప్రభుత్వంతో జరిపిన పోరాటాలంకంటే. వుద్యమాలకంటే ఎన్నిరెట్లో ఎక్కువగా నడపవలసి వచ్చేదనిపిస్తుంది. ప్రజలలో, ప్రజా జీవితంలో ప్రబలిపోయిన నీతిమాలినతనానికి, సంకుచిత్వానికి, క్రమశిక్షణా రాహిత్యానికి ఆవేదనతో ఆయన ఆమరణాంతం ప్రాయోపవేశానికి పూనుకొని వుండేవారేమో ననికూడా అనిపిస్తుంది. ఏమైనా బాపూ సజీవులైవుంటే దేశానికి ఇప్పటి కొంతమేలే జరిగివుండేదని మా విశ్వాసం.

ఏమైనా మహాత్ముడు మా వాడని చెప్పుకొని ఆనందించడము, గర్వించడము, గొప్పలు చెప్పుకోడముతప్ప; ఆ మహనీయుడు పుట్టినదేశమని, ఆ మహాత్ముడు తిరిగిన దేశమని, ఆ పూజనీయుని పవిత్రోపదేశాలు స్వయంగా విన్నదేశమనే ఖ్యాతిని తేలేకపోయాము. భారతదేశం శాంతి సౌభాగ్యాలతో, భారత ప్రజలు ప్రేమ సౌహార్దాలతో ఆదర్శప్రాయం కావాలని ఆత్మబలిదాన మొనర్చిన ఆ త్యాగమూర్తికి తీరని అపచారమే చేశాము. నిష్కృతిలేని పాపం ఇది. ఈ శతజయంత్యుత్సవ సందర్భంలో గాంధీజీ పవిత్రాత్మకు అంజలి ఘటించడమేకాదు; ఈ విశ్వాసఘాతుకులను క్షమించమని ప్రార్థించవలసివుంది.

గాంధీజీపేరు గాంధీ బోధనలు తెలియనివారు మనదేశంలో లేరు. కాని వారి ఆశయాలు, ఆదర్శాలు, బోధనలు, వాటి విశిష్టతలు, విలువలు తెలియవలసినంతగా తెలియదని మా అభిప్రాయం. వారి సిద్ధాంతాల మహోత్కృష్టత సామాన్య ప్రజల హృదయంలో నాటుకోలేదు. ప్రజలకు వారి బోధనలసారం అవగతమైవుంటే, మానవ విలువలు ఇంత జీర్ణించిపోయేవికావు. రాజకీయ నాయకులు గాంధీజీ పేరుతో ఆత్మవంచనకు, పరవంచనకు పూనుకున్నా; సామాన్య ప్రజలైనా బాపూ మార్గంలో నడచుటకు పూనిక వహించివుండేవారు. పోయిన తరము, ఈ తరం సంగతి పోయినా; భవిష్యత్ తరానికైనా గాంధీజీ పవిత్ర సందేశాలను హృదయగతమయ్యేటట్లు చేయడం అవసరం. గాంధీజీని గూర్చిన పుస్తకాలొస్తున్నాయి, ప్రసంగాలొస్తున్నాయి, రేడియో కార్యక్రమాలొస్తున్నాయి. ఇవి చాలవు. ఒకటవ తరగతి విద్యార్థి మొదలు పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థివరకు గాంధీజీ సిద్ధాంతాలను ప్రత్యేకంగా అధ్యయనం చేసేట్లుండాలె. తరగతికొకటి పాఠ్యాంశాలు నిర్ణయించాలె. అందులో పరీక్షలు జరగాలె. విద్యార్థిదశలో నాటుకున్నది, జీవితాన్ని తీర్చిదిద్దుతుంది దానిప్రభావం సమాజమంతటిమీద పడుతుంది. అంతేకాని, గాంధీగారు పోర్‌బందరులో పుట్టారు, ఖద్దరు కట్టారు, శాంతి సత్యాలను ప్రబోధించారు, మత సహనాన్ని నూరిపోశారు, హరిజనోద్ధరణను చేపట్టారు అంటే లాభంలేదు. ప్రభుత్వం ఈ ఇరవైఏళ్ళనుండి ఈ పని ఎందుకు చేయలేకపోయిందో అర్థంకాదు. ఇప్పుడైనా, ఈ శతజయంతి ఆత్మపరిశీలన సందర్భంలోనైనా; గాంధీజీ ప్రబోధాల విలువలను, విశిష్టతలను, విజయాలను పాఠ్యాంశాలుగా పెట్టాలని కోరుతున్నాము.

దేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించి, ప్రజలకు వెలుగును చూపి, వారు మనుషులుగా బ్రతకాలని వరితపించి, ఆత్మార్పణంచేసిన ఆ పుణ్యశ్లోకునికి, మహనీయునికివే మా జోహారులు. అంజలులతో, జోహార్లతో శాంతించే హృదయం కాదు బాపూది. శాంతి సహనం, ప్రేమ సౌదరత్వంతో మెలగి, దేశాన్ని హింస, దోపిడి, దరిద్రం, దీనత్వం లేని స్వర్గసీమగా తీర్చిదిద్దుకో గలిగినప్పుడే వారి ఆత్మకు శాంతి. ఈ శతజయంతి సందర్భంలోనైనా గాంధీజీ నామాన్ని కాకుండా, వారి బోధనలను మననం చేసుకోగలిగితే, ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోగలిగితే ఈ జయంతులకు సార్థకత్వ లేకుంటే ప్రతి జయంతిపలె ఇదీ దండుగ!

— —



భారత స్వాతంత్ర్యంకోసం సర్వత్యాగాలుచేసి, ఆ స్వతంత్ర భారత దేశంలో వుండుటకు నోచుకోలేకపోయి; ప్రప్రథమంగా 1 వ తేది ఇండియాకు వచ్చిన సరిహద్దుగాంధీ

# ఈ వారం విశేషాలు

### శతజయంతి

మహాత్ముని శతజయంతి దేశమంతటా (ప్రపంచమంతటాకూడా) లాంఛనంగా (అడంబరంగాకూడా) జరిగింది. గాంధీ శతజయంతినాడు మనదేశంవున్న పరిస్థితి చూస్తుంటే - ఇది గాంధీ తిరుగాడిన గడ్డేనా అనిపిస్తున్నది. నిన్నటిదినం, గాంధీ పుట్టి వందేళ్లయిన రోజా, లేక గాంధీజీ చచ్చిపోయి నూరేళ్లయిన రోజా అనిపిస్తున్నది. కలవనీతలేకుండా గాంధీ సిద్ధాంతాలన్నీ గాలికెగిరిపోయిన దేశమిది నేడు. అంతపంది వేదికనెక్కివున్న ఈ నుటకాల దేశంలో గాంధీకి వారసుడైనవాడు నేడు మనకు వొక్కడైనా వున్నాడా అనిపిస్తున్నది. "రాజకీయాలకు పెద్దయిన నీ వారసులు వాజమ్మలకన్నేతలైవున్నారు" ఏంచేస్తాం! ఇదీ నేటి మనదేశ పరిస్థితి!

"ప్రజాగళంద్విడిమొర" అనే కావ్యకండికలో వొక కవి మొరపెట్టుకున్నట్లుగా:

"బాపూ! నువ్వెక్కడున్నావు బాపూ!
నీవు పుట్టినరోజని అంటారు నేడు
నీవెకాదు మాకు దేవుడుకూడా లేడు
నీవు పూర్ణుకవదిలేసిన సంస్థానం
పోయిందిఖళ్ళి.
నీ వారసుల రాజ్యంలో
నీటికి తావేదిబాపూ?
నీ మాటబడిని ప్రాణం
నిలుపుకునేదెట్లు బాపూ?
చెట్టుపేరుచెప్పి అమ్ముతున్నారు పండ్లు
గిట్టకున్నా కొంటున్నాము లేవు కండ్లు
నాడు నీనాడు ప్రజాసేవ ప్రవత్తి
నేడు అయిపోయున్నది దొంగవృత్తి
ప్రభుతా మకరి గ్రసిత
ప్రజాగజేంద్రుని మొర
ప్రాణంబుల్ రావుల్
తప్పినాయిరా దొం!........"

—అంటూ దేశం మొరపెట్టుకుంటున్నది నేడు. నీకు నివాళి అర్పించేందుకు మా చేతులు మలినమై వున్నాయి నేడు!

ఢిల్లీలో పెద్దయెత్తున విస్తారమైన 'గాంధి దర్శన్'ను ప్రారంభోత్సవం చేసేందుకు ప్రత్యేకాహ్వానితులుగా గాంధి ప్రియతమ సహచరులు శ్రీగఫార్‌ఖాన్ 1 తేది ఢిల్లీకి వచ్చారు. ఒకేవొక పంచ, చున్నటి మూట గట్టుకొని చంకనపెట్టుకొచ్చారు ఈ సరిహద్దు చక్రవర్తి. ఢిల్లీలో పెద్దయెత్తున స్వాగతమివ్వబడింది గాని వరకు బడలిక వల్ల బాగా అలసిపోవడంతో ఆయన ప్రారంభోత్సవం చేయలేక పోయారు. ప్రధాని ఇందిరమ్మే ప్రారంభం చేయవల్సివచ్చింది. ఇదిఅనుకోని ఆకాశంగమే!

### దేశానికి తలవంపులు

దేశానికి తలవంపులు తెచ్చేపనులు చేస్తున్నారు మన నాయకులు. మనది నంగిరిలోనగుబాట్ల దేశమై పోయింది. రబాత్‌లో మనకు జరిగిన పరాభవానికి ఇంతకంటే మనమేమి చెప్పుకోగలం?

జెరూసలెంలోని అల్ అక్సామసీదుకు ఎవడో వున్మాది నిప్పుపెట్టాడు. దీన్ని మిషగా తీసుకుని ఇజ్రాయిల్‌ను ఖండించేందుకు, ప్రపంచ ప్రజల సానుభూతిని సంపాదించేందుకుగా యీ సంఘటనను వాడుకునేందుకు; ఇజ్రాయిల్ మీదవున్న అనాగరికమైన ద్వేషభావంచేత దానిమీద వొక ఆరోపణచేసే నిమిత్తం ఇస్లాం రాజ్యాలనే పేరిట రబాత్‌లో వొక మహాసభను జరిపేందుకు అరబ్ దేశాలు నిశ్చయించుకున్నాయి.

ఈ సభలో నాజర్ పాల్గొనలేక పోయినాడు. కాగా, ఇది కేవలం ఇస్లాం సమస్యకాదని ఆతడు ప్రకటించాడు. ఇజ్రాయిల్ సమస్య ఇస్లాంసమస్య కాదుగదా! ముస్లిములు అశేషంగా వున్న ఈజిప్టులాంటి దేశ అధినేత ఆ విధంగా అంటే, ఎంతో తేడాగా ప్రపంచంలో మూడోవంతు ముస్లిమ్ జనాభా వున్న మతాతీతమైన మనదేశం— ఆ ముస్లింమత ప్రమేయంతో గొరవ చేయమాన ఆ మహాసభకు వెళ్ళేందుకు మన కేంద్రప్రభుత్వం ఎంత కావలెయపడ్డది!

తొలుత ఆ మహాసభకు, ఇండియాకు ఆహ్వానంరాలేదు. రావల్సినపనిలేదు. పాకిస్తాన్ ఎత్తుగడేమో నని మన కేంద్ర ప్రభుత్వం ఎంతో కావ్యతయం ప్రదర్శించి; ఆహ్వానం కోసం దేబిరించింది. ఈ సన ప్రభుత్వ కావ్యతయకోరమింగి రాష్ట్రా పంటి కిట్టులు అందించారు.

మన ప్రభుత్వం ప్రదర్శించిన కావత్రయంచూచి, వదిన అందుర్దాయూరింటి కొత్తపొరిక నిర్వాహకులు ఏదో పోనీలే అన్నట్టు ఆహ్వానం పంపారు. పంపించే

—తరువ 12 వ పేజీలో

## 1915 లో నెల్లూరులో గాంధీజీ



గాంధీజీ దక్షిణాఫ్రికానుండి స్వదేశానికి తిరిగివచ్చిన కొద్దికాలానికే 1915 మే 4, 5, 6 తేదుల్లో నెల్లూర్లో జరిగిన 21 వ మద్రాసురాష్ట్ర రాజకీయ మహాసభకు హాజరయ్యారు. కూర్చున్నవారు ఎడమనుండి కుడికి:— రైట్ ఆనరబుల్ వి. యస్. శ్రీనివాసశాస్త్రి (వీరి శతజయంతి గతవారమే జరిగింది), గాంధీజీ, స్వర్గీయ రేబాల లక్ష్మీనరసారెడ్డి, ఎస్. శ్రీనివాసయ్యంగార్. నిల్చున్నవారు:— సి. వెంకటరంగంనాయుడు, జి. ఎ. నటేశం, కె. ఎ. వీరరాఘవాచార్యులు.

# మాతృభూమికే పనికిరాకపోయిన మహాత్ముడు

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య

### సత్యాగ్రహం వ్యక్తి పరమా? సాంఘికము కూడానా?

సత్యాగ్రహ సమర తంత్రోపాయాన్ని మొదట కనిపెట్టిన వ్యూహమని అనంతరము గాంధిగారే ప్రపంచానికి తెచ్చి ఫలప్రద మొనర్చిన కీర్తికి అర్హుడు. వ్యూహోదుడు ప్రయోగించిన శక్తి ఒక్క వ్యక్తి పైననే ఆ వ్యక్తి కన్నతండ్రి. కాని గాంధిమహాత్ముని పోరాటము 6 కోట్ల బ్రిటిష ప్రజలతో, పరాయి దేశస్థులతో. న్యాయము, ధర్మము, నీతి అడుగంటిన అసత్యకాలంలో, స్వజనుల అనైక్యతకు అలవాటువడి, వేయి సంవత్సరాల పరరాజ్య శాసనసత్వములో తన స్వశక్తిని, స్వబుద్ధిని కోల్పోయిన దినాల్లో.

సత్యాగ్రహియొక్క సహజలక్షణాలైన కఠోరతరము, సత్యోత్సాహము, క్షమ, వ్యక్తులపైన పారినట్లు ముక్కుమొగము ఎరుగని కోట్లకొలది ప్రజలపైన పారదు. అట్టి అననుకూల పరిస్థితులలో గాంధిమహాత్ముని అసహాయోద్యమము ఫలప్రదము కావడం ప్రపంచ చరిత్రలో కనివిని యెరుగము. అందుకనే తన ప్రజలు తన దేశములో తన్ను విస్మరించుచుండినా అగర్ర శత్రువుగానుండిన బ్రిటను నిన్న మొన్నటి వరకు "ధనవంతులచేతి కీలుబొమ్మ" అని గాంధిగారిని తూలనాడిన సోవియటు రష్యా, నేడు ఆ మహనీయుని వంద సంవత్సరాల జయంతిని వేడుకతో తమ దేశాలలో జరుపుకొను చున్నవి.

గాంధిగారికి పూర్వము 1817-62 సంవత్సరాలలో జీవించిన హెన్రీతోరో మహనీయుడు శాసహింసను చేయనొల్లక దీపాలను మద్దతుకొనే ప్రయత్నంలో పని అవుతుందే దోమల సంరక్షణకొరకు, దీకటి పడక పూర్వమే భుజించేవాడు; పంటమంటల్లో నశించే క్రిమికీటకాల కొరకు వచ్చి ఆహారాన్నే భక్షించేవాడు. ఇంటిలో ఉండక చెట్లక్రింద జీవితాన్ని గడిపేవాడు. పత్రికలను చదువకుండా, హాయిలను వ్రాయకుండా, తాను వ్యాపారానికి అనుమతించని వారిపైన అమెరికా ప్రభుత్వము విధించిన యుద్ధపన్నును చెల్లించకుండా కారాగృహ శిక్షను అనుభవించిన సత్యాగ్రహి, సహాయ నిరాకరణ యోధుడు.

గాంధిగారికి సమకాలికుడైన టాల్‌స్టాయి అగర్భ శ్రీమంతుడు. అనేక రసవత్తరమైన గ్రంథాలు రచించిన వేదాంతి; వేలకొలది ఎకరాలభూమిని పేదలకు పంపకము చేయ నిశ్చయించియు భార్యాబిడ్డలు కలసిరానందున 80 వ ఏట రహస్యముగ యిల్లు వదలి పందమైళ్ళు నడిచి అజ్ఞాతంగా ఒక చెక్కాలు కుట్టువాని అంగటిలో కూలికి పొట్టపోసుకొనుచు అమవులు బాశాడు.

వీరిరువురు తమ స్వంత జీవితాలను ధన్యమొనర్చుకొనుటతో తృప్తిపడవలసి వచ్చినది. సంఘానికి ప్రత్యక్ష రేవు దీపాలవలె వుండలేకపోయినారు. వారి సంకల్ప మహిమ మిణుగురు పురుగువలె మెరిసినది. వెంటనే అంతమొందినది. వారి తర్వాత అమెరికా, రష్యాలలో వెల్లివిరిసిన హింసాకాండకు, సామ్రాజ్యవాదానికి, పరాయి ప్రజల పీడనకు, అక్రమ సంపాదనకు, పేదప్రజానీకము యొక్క దారిద్ర్యానికి ఎంతమాత్రము అడ్డుతగులలేకపోయిరి. గాంధిగారు అట్టుగాక లక్షల కొలది వ్యక్తులకు మార్గదర్శియై కోట్లకొలది భారతీయులకు ఆశాజ్యోతియై వెలిగినారు. మత, కుల, స్వలాభ భేదభావాలతో చీలి చెల్లాచెదరైన భారతీయులను ఒక్క తాటిమీద ముప్పది సంవత్సరాలు ఎదురులేక నడిపించి ప్రత్యేకతను సృష్టించినారు. అజాతశత్రువనే బిరుదును ప్రజలవల్ల సంపాదించుకొన్నారు. సర్వేశ్వరుని నామాన్ని స్మరిస్తూ కన్నుమూశారు. ఇంతటి మహకార్యాలను మరెవ్వరు సాధించలేకపోయినారు

### శత్రుప్రేమ

ఈ విజయాలకన్నిటికి ముఖ్యకారణము వారికుండిన శత్రుప్రేమ; ప్రాపంచిక సౌఖ్యములయెడల విరక్తి. సాటిలేని దైవభక్తి. మచ్చుకు రెండు నిదర్శనాలు. హరిజనుడుగాపుట్టిన సందర్భాన్ని ఆధారపరచుకున్న అంబేద్కరు, మహమ్మదీయుడైన కారణముతో దీర్ఘ పరిపాలించే పద్ధతిగొట్టకలైన బ్రిటిషు పాలకుల మద్దతును అండగా చేసుకొన్న జిన్నా, గాంధిగారి శత్రుప్రేమను తమ వాదోపవాదాలలో అక్రమ లాభాలకు వుపయోగించుకొని తెగినదాక లాగుతూ ఒకరు సాయంకులతో కలిసిపోదామని, మరొకరు బ్రిటిషు ప్రభుత్వమే ఎల్లకాలము భారతంలో వుండవలెనని కోతిపిడికిలివట్టు వట్టుతూ మహాత్ముని దూషించసాగారు.

14-8-1931 తేదీన బొంబాయిలోని మణిభవనంలో జరిగిన సంభాషణలో గాంధిగారిని అంబేద్కరు "నీకు, నీ కాంగ్రెసుకు మాతృభూమి కావలెనేకాని, నీతితోను, సిద్ధాంతాలతోను పనిలేదు" అని నిందించారు. లండనులో జరిగిన రౌండ్ టేబిల్ సమావేశంలో, కాంగ్రెసు భారతదేశపు మూలవాసులవబడిన హైందవుల అనగా అస్పృశ్యులవబడిన ప్రాతినిధ్యం వహించుచున్నదనే వాదాన్ని అంబేద్కరు, జిన్నాలు ఎదుర్కొన్నారు. ఆయన ప్రాతినిధ్యాన్ని ఆంగ్లేయుల సమక్షంలో నిరాకరించారు. బ్రిటిషు పాలకులు కోరినంతపనిచేసి రాజీలను తిరస్కరించారు. ఇదంతా చేయడం కొందమందికోతులవలె తాము కూర్చుంటే విడిలేక మహాత్ముడు లొంగిపోయి తాము కోరినవన్నీ వదులుకుంటాడని. బ్రిటిషు ప్రధాని మాక్డొనాల్డు అంబేద్కరును అందుకు మెచ్చుకున్నాడు.

గాంధిగారిని "బాధ్యతలేని వ్యక్తి అని", గాంధిగారు "హరిజనులకు హితుడు అనలే కాదుగదా, కిరాయికిగల విరోధికూడా కాదని" ఇండియాకు ప్రాతినిధ్యాన్ని వహించుటకు గాంధిగారికన్నా అనర్హుడు మరొకరు లేడని, ప్రజల సమీకరించేశక్తి అతనికి శూన్యమని, ఎందరు మహాత్ములు వచ్చినా పోయినా అస్పృశ్యులు అట్లనే వున్నారని, తూలనాడారు. హరిజనులు హిందువులుకారని బౌద్ధమతంలో వారిని చేరుస్తానని బెదిరించారు. అవసరమైతే శిక్కుమతములో దూసకానని క్రైస్తవులలో తమకులాన్ని చేరుస్తాననికూడ భయపెట్టారు; పాకిస్తానును వండియిస్తే ఇండియాకు నష్టములేదని కూడ వాదించారు.

గాంధిగారు అంబేద్కరును పల్లెత్తుమాట అనలేదు. జిన్నాను క్వైదే ఆజాం అనే మహోన్నత బిరుదుతో పర్చించేవారు.

గాంధిగారి అహింస గాంధిగారితోనే పోయిందని విసుగుచెందిన భారతీయులు

—తరువ 10 వ పేజీలో

గ్రాము : భారత్. టెలిఫోన్ : 44.

కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి

రెడ్డీస్ కాఫీపొడి

భారత్ వక్కపొడి

పేరు ప్రఖ్యాతి చెందినవి.

— విక్రేతలు —

పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డి కంపెని

ట్రంకురోడ్డు—కావలి.

# ఆహారోత్పత్తి: గాంధీజీ అభిప్రాయాలు



భారత స్వాతంత్ర్య సంధాత, జాతిపిత గాంధీజీ శతజయంత్యుత్సవాలు మన దేశంతోపాటు, ప్రపంచ దేశాలన్నీ సహరి కొత్సాహంతో, గౌరవభక్తి ప్రపత్తులతో నేడు జరుపుకుంటున్నవి. ఆ సత్యసంధుని జీవితమే ఒక శాస్త్రగ్రంథమవుతుందంటే అతిశయోక్తి కాదేమో. సామాన్య ప్రజల జీవితాలకి సంబంధించిన అన్ని విషయాలనుగూర్చి గాంధీజీ తమ అభిప్రాయాలను నిర్దిష్టంగా వివరించి ప్రజలనుద్బోధించారు. ఆహారోత్పత్తి- వినియోగాలపై మహాత్ముని సూచనలు మనకు శిరోధార్యములు.

## స్వయంపోషకత్వం

వ్యవసాయరంగములో స్వయం పోషకంగా ఉండగల క్షమత మన దేశానికి వుందని, ఆహారంకోసం మనము ఇతర దేశాలపై ఆధారపడరాదని గాంధీజీ పదే పదే చెప్పేవారు. ప్రధానంగా వ్యవసాయ దేశమైన మన భారత దేశం తనకు కావలసినంత తాను పండించుకోవడమే కాక, ఇతరదేశాలకుకూడా ధాన్య సహాయం చేయగలగాలని జాతిపిత ఆకాంక్షించారు. ప్రధాన జీవితావసరమైన ఆహారం కొరకు ప్రజలు ప్రభుత్వం మీద ఆధారపడడం ఆయన సహించేవారు కాదు. “ప్రజలు తమ కాళ్ళ మీద తాము నిలబడలేక, ప్రతి అవసరానికి ప్రభుత్వ సహాయం కోరడం కొనసాగిస్తున్నపుడు, ప్రజాస్వామ్యం ఒక అవహేళనగా, స్వరాజ్యం ఒక భ్రాంతిగా పరిణమిస్తుంది” అని బాపూజీ వక్కాణించారు.

## భూసార అభివృద్ధి

ప్రభుత్వ సహాయం అపేక్షించకుండా, రైతులు తమంత తాముగా అధికాహారోత్పత్తికి తీసుకొనదగు చర్యలనే గాంధీజీ సూచించారు. భూసార అభివృద్ధికి-కంపోస్టు ఎరువును ‘ఇండోరుపద్ధతి’లో తయారు చేయడాన్ని వివరంగా తెలియజేశారు. వృక్ష, జంతు సంబంధమైన సేంద్రియ పదార్థమునుండి, సూక్ష్మజీవుల ద్వారా కంపోస్టు తయారగును.

**శ్రీ చిత్రకవి ఆత్రేయ ఎం. ఏ.**

## కంపోస్టు టైంటేబిల్

ఏరోజు ఏపని చేయవలసింది గాంధీజీ ఈ విధంగా తెలియజేశారు.

మొదటిరోజు: 30 అడుగుల పొడవు, 14 అడుగుల వెడల్పు, 2 అడుగుల లోతు గల ఎరువు గుంటను ఎత్తైనప్రదేశములో త్రవ్వి, ఆ గుంటలో ఒక్కొక్కభాగాన్ని-(అరను) వరిగడ్డి, పశువుల మలమూత్రముతో తడిసిన మట్టి, బూడిద, వరిపొట్టు, వేరుశనగపొట్టు, చెఱకుపిప్పి, పొలంమీదికి పనికిరాని అన్నిరకాల పచ్చి ఆకులతో నింపడం ప్రారంభించవలెను.

ఆరవరోజు: ఒక అరను నింపడం పూర్తిచేసి, బాగుగా త్రొక్కి, దానిపై ఒకటి, రెండంగుళముల మందమున పశువుల మలమూత్రములను చల్లవలెను. అది సూక్ష్మజీవులు పనిచేయుటకు ‘ప్రారంభకము’ (స్టార్టర్)గా తోడ్పడును.

పన్నెండవరోజు: మొదటిదఫా నీళ్ళు చల్లవలెను.

పదిహేనవరోజు: గుంటలో ‘ఉన్న ఉన్న’ కంపోస్టును పొరపొరగా పైనుండి క్రిందికి త్రిప్పి, నీళ్ళు చల్లవలెను. లోపల తడి, గాలి నిలవ వుంచేటందుకు ఈ చర్య దోహదం చేస్తుంది.

ఇరవైనాల్గవరోజు: రెండవసారి నీళ్ళు చల్లవలెను.

ముప్పయవరోజు: కంపోస్టును రెండవసారి పొరలవారీగా పైనుండి క్రిందికి త్రిప్పి నీళ్ళుచల్లవలెను. సుద్ద, సున్నము, బూడిద, ఎర్రమన్ను ఒకపొరలో వేయవలెను. అది ‘న్యూట్రలైజరు’ గా పనిచేసి, కంపోస్టులోని ఆమ్లమును తగ్గించును.

ముప్పదిమూడవరోజు: మూడవసారి నీళ్ళు చల్లవలెను.

నలభైఅయిదవరోజు: నాల్గవసారి నీళ్ళు చల్లవలెను.

అరవయ్యోరోజు: మూడవదఫా కంపోస్టు త్రిప్పి, నీరుచల్లవలెను.

అరవైయ్యేడవ, డెబ్బైఅయిదవ రోజులు: ఆరవ, ఏడవదఫాలు నీరుచల్లవలెను.

తొంభయ్యోరోజు: కంపోస్టు ఎరువు పొలమునకు ‘మంచి ఆహారం’ రూపంలో సిద్ధముగ నుండును.

కంపోస్టుగుంట పొడవు పదిఅడుగులు, లోతు మూడడుగులకు మించకుండా, పై పద్ధతిలో రైతులందరు కంపోస్టు ఎరువును శాస్త్రీయముగ తయారుచేసుకొనవచ్చును.

## బాపూజీ సూచనలు

గాంధీజీచే నడుపబడిన వారపత్రిక ‘హరిజన్’ సంచికలలో ‘ఆహారోత్పత్తి-వినియోగాల’ పై మహాత్ముడు చిత్తశుద్ధితో చేసిన ఈ క్రింది సూచనలు నేటికీ ఆదరణీయాలే!

★ సర్కారు (ఆంధ్రప్రదేశ్) జిల్లాల్లో లక్షల ఎకరాలలో, మానవజాతికి హానికరమైన, పొగాకును పెంచడం వీలైనంత మేరకు తగ్గించి, ఆ సారవంతమైన నల్లరేగడి భూములలో ఆహార సస్యములను పండించాలి.

★ బీడుగావున్న ప్రతి అంగుళము సాగుకు లాయకీఅయిన భూమిని దున్ని ఆహారధాన్యాలు పండించాలి.

★ ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రింది కాలువ ఒడ్డు గట్లమీద చాల తక్కువ పెట్టుబడితో సమృద్ధిగా కూరగాయలు పండించుకోవచ్చును.

★ ఒక సెంటునేలకూడా లేనివారు పగిలిన పాతకుండలు, పెట్టెలు, తట్టలు సేకరించి వాటిలో మట్టిపోసి కూరగాయలు పెంచాలి.

★ ప్రతి కుటుంబము ఇంటి పెరటులో ఏడాది పొడుగునా కూరగాయలు పండించాలి.

★ సహకార వ్యవసాయమును ప్రోత్సహించాలి.

★ అందంకొరకు (పూలు) కాకుండా, ప్రధానంగా ఆహారంకోసం (కూర) మొక్కలు పెంచాలి.

★ పశువుల పెంపకం గ్రామపంచాయతీ పరంగా నిర్వహిస్తే చాల లాభాలున్నవి.

★ పండుగలు, విందులలో ఆహారం వృధాచేయడం మానాలి.

★ రైతుల కుటుంబాలకు సరిపోగా మిగిలిన ధాన్యమును గ్రామపంచాయతీలే సేకరించి, అవసరమైనవారికి పంచి, మిగిలిన ధాన్యం ప్రభుత్వానికివ్వాలి.

★ దంపుడు బియ్యమునే ప్రజలు వాడాలి.

★ బిడ్డలు, తల్లులు కాబోయే స్త్రీలు, శ్రామికులు తప్ప మిగతా వారందరూ వారానికి ఒకపూట భోజనం మానాలి.

★ ఆహార ధాన్యాలు నిలవ చేయడంలోను, రవాణా చేయడంలోను వృధా కాకుండా చూచుకోవాలి.

★ ప్రభుత్వోద్యోగులు మానవతా దృక్పథముతో, శ్రద్ధాళువులై చురుకుగా పనిచేసి, రైతులకు స్వయం సహాయ సూత్రమును బోధించి, వారిని అధికాహారోత్పత్తికి కార్యోన్ముఖులను చేయాలి.

## ‘అన్నదాతా!’

గాంధీ మహాత్ముడు రైతును ‘అన్నదాతా!’ అని సంబోధించి, మన కృషీవలుడు అన్నదాతగా సార్థక నామధేయుడు కావాలని మనసారా వాంఛించారు. అహింస, ప్రేమ, త్యాగాలు సాధనాలుగా సర్వోదయానికి కృషి చేసిన మన జాతిపిత గాంధీజీ సూచనలను అందరు తన శక్తిమేరకు పాటించి, మన నాల్గవ పంచవర్ష ప్రణాళికా ప్రధాన లక్ష్యమైన ‘వ్యవసాయ విప్లవము (గ్రీన్ రెవొల్యూషన్) ను సాధ్యం చేయగలరని ఆశించుదాము.

— —




# గాంధీగారు- పూలమొక్కలు

గోరాగారి ‘ఎథీయిస్టు’ నుండి

1945 నాటిమాట. గాంధీగారు బొంబాయిలో జి. డి. బిర్లాగారింట అతిథిగా వున్నారు. పైన మిద్దెమీద పూలతొట్లు కనబడ్డాయి. అప్పట్లో గాంధీగారి దృష్టి అంతా— దేశ ఆహార పరిస్థితి పైవుంది. బెంగాల్ కరువు, వేలాదిమంది కలకత్తా వీధుల్లో ఆకలితో అలమటిస్తున్న వార్తలు గాంధీగారి హృదయాన్ని కలవరపరుస్తున్నాయి. ఆహార కొరతను తీర్చేదెట్లా అని గాంధీజీ ఆలోచిస్తున్నారు.

“తాల్మీసంఘం” (విద్యాసంస్థ) సభ్యులను పిల్చి- వారితో గాంధీగారు ఇలా అన్నారు— “దేశంలో ఒకవైపు తీవ్రంగా ఆకలిచావులు సంభవిస్తుంటే మీరుమాత్రం మీమీ విద్యావిషయాల్లో నిమగ్నమైవున్నారనడం భావ్యంగాలేదు. బేసిక్ విద్యావిధానంలో దేశపరిస్థితులకు అనుగుణంగా ప్రవర్తించడం నేర్చుకోవాలి. చేతనైనంత వరకు దేశ ఆహారపరిస్థితిని మెరుగుపర్చేందుకు తోడ్పడాలి”— అన్నారు.

ఈ భావనలోవున్న గాంధీజీ బిర్లా బంగళా మేడమీద పూలకుండీలు చూచి వోర్చుకోలేకపోయారు. ఈ కుండీల్లో పూలమొక్కల్ని పెకలించి వాటిస్థానే కూరగాయల మొక్కలు పెంచాలన్నారు.

అప్పుడు గాంధీగారి పక్కనున్న అగతా హారిసన్ అనే ఆంగ్లేయ వ్యక్తి అన్నారు. “అదేమిటి? ప్రజలు పూలు పెంచరాదా? మానవ దేహానికి అన్నం ఎంత అవసరమో, పూల వాసనలు, రంగులు, అందాలు మానవాత్మకు అంత ముఖ్యమేకదా!”

అందుకు గాంధీజీ సమాధానమిదీ: “ఏది అందమైందో అది అవసరమైంది, ఉపయోగకరమైంది కానక్కరలేదని, ఏది అవసరమైందో, ఉపయోగకరమైందో అది అందమైంది కానక్కరలేదని నమ్మకంకల్గిస్తూ మనవాళ్ళు మనకు బోధచేశారు, నూరిపోశారు. ఉపయోగకరమైంది అందంగాకూడా వుండగలదని నేను చూపాలను

—తరువాయి 9 వ పేజీలో

# మహాత్మా, మీబాట విడిచి నడిచాం!

మహాత్మా! నీవేనా ఈ గడ్డపై నడిచి మా జీవనాలను పావనం చేసినవాడవు? ఇంకా నీవు సూక్ష్మశరీరంతో మా బాధలను తిలకిస్తున్నావా? లేక నీ లీలను మరొక్కడో ఒకతావున ప్రదర్శించడానికై దేహధారివై వుంటూ పరికిస్తున్నావా?

నీవు మెట్టిన ప్రతి పదహారువన్నెల బంగారమైనది. మేము పట్టిన బంగారం నిర్జీవహీనమై మట్టిపాలైపోతున్నది. ఏం చేయమంటావు?

నీవు రంగప్రవేశం చేసేనాటికి మేము మానవులం కూడా కాలేదు. పశు-మానవ స్థాయిలో వున్నామేమో? అట్టివారిని మానవులుగా మార్చి కడకు దివ్యత్వాన్ని వారికి ప్రసాదించవలెనని అహర్నిశం ఆరాటపడినావు. మేమిప్పుడు దానవులమై పోతున్నందుకు దుఃఖిస్తున్నావా?

నీ వంటి మహానుభావుని వ్యక్తిగా అవతరించి, పాపులకోసం, అహింసాయుత చరిత్రలో కథ కొన్నాళ్ళ మళ్ళీ అర్ధ-తిరిగి నడపడం చిన్నాము. అప్పుడు కన్నాము.

అంతమాత్రాన మేము నిష్క్రియులమై పోము. నీ బోధ వృధాకాబోదు.

నీ బాటను విడిచి నడిచి పూర్తిగా చెడినాము. ఇంతకంటె చెడలేము. ఇక మళ్ళీ నీ గీతను నమస్కరించుకుని సంచరించి దేశాన్ని గట్టెక్కించెదము.

నీవు నేర్పినది సహనము. మరల దానిని అలవరచుకుని సమస్యలను పరిష్కరించుకుంటాము. సహనం వుంటే సమస్యలన్నీ తరుగులో వుంటుంది.

నీవు నేర్పినది ప్రేమ. స్వార్థాన్నిగాక తిరిగే దేశాన్ని అందరం ప్రేమించి కృతకృత్యుల మయ్యెదము.

నీవు బోధించినది అహింస. అది అప్పటికి ఇప్పటికీ మాకెవరికీ పూర్తిగా అర్థం కాలేదు. కాని, హింసను అతి పరిమితం చేసెదము. దేశరక్షణకై మిలిటరీ శక్తిని వినియోగించెదము. దండయాత్రను శస్త్ర రహితంగా కేవలం ఆత్మశక్తితో తిప్పికొనడం ఇంతలో మావలన అయ్యేపనిగాదు.

నీవు నేర్పిన నీతిని క్రొత్తగా శక్తిని సంపాదించెదము. ఆశక్తిని దౌర్జన్యకాండలో శక్తివంతుల హింసకు ఒక నవహస్ర భాగంకూడా వుండదు. బలవంతుడే కడకు సత్యమైన అహింసావాది కాగలడుగదా!

## పరిశీలకుడు

నీవు శోషణలేని సమాజాన్ని ఆశయంగా మాకు చూపినావు. అందుకై, తప్పటడుగులు కొన్ని పడినా, సర్వకం మళ్ళీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషి చేస్తాము.

నీవు కర్మయోగివి. మమ్ములను ఈ కర్మభూమిలో సహాయానంగా కర్మయోగంలోకి దించినావు. ఈ విషయంలో నీ సాధన అత్యద్భుతం, అపూర్వం.

నీవులేని లోటు దేశానికి, లోకానికి కన్పిస్తున్నది.

నిన్ను వర్ణించడం నా తరంగాదు. నీ కీర్తి అజరామరమైనది. నీవు భారత రాజకీయ గగనంపై తారవలె ప్రకాశించి కన్నుమూసేలోపల చేసిన చర్యల వైనం, ఆ స్థాయి సామాన్యమైనదికావు. నీ అంతస్థు నానాటికీ పెరిగింది. బ్రహ్మాండమంత అయినదని అంటే అనత్యాత్మం అతిశయోక్తి అందులో వుండదు.

నీ వంటి అపూర్వ అసహాయ శూరుడివో మేమెరుగమా? నీ చింతన సర్వం ఆధ్యాత్మికం, నీ కార్యక్షేత్రం సర్వం రాజకీయం. నానారకాలమంది రాజకీయం అని విసుగుపుట్టించే క్షేత్రాన దివ్యమైన కార్యక్రమాన్ని నడిపి భారతవర్షాన్ని ఆధునిక ప్రపంచంలో ప్రకాశింపజేసిన మహనీయుడవు నీవు!


నాటి రాజకీయములను నీవు పవిత్రం చేసినట్లే, నేటి రాజకీయాలను మేము పరిశుద్ధం చేయవలసివున్నది. అందుకు పూను కోక పారిపోయే భావులను గాంధేయులనడం గాంధి స్మృతికి అపచారం!

ఈ నాడు మహాత్ములేరీ లేక శత్రువులేరీ అని అడుగుతారా? సమాధానం వినండి. మహాత్ముడు మనకంటె ముందు మహాత్ముడిగా పుట్టలేదు, ఆ విధంగానే పెరిగి పెద్దవాడై, కడకు మనలను వుద్ధరించడానికి రాలేదు.

మహాత్ముడు మొదట లేనేలేడు. మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధి సర్వ సామాన్యుడు. ఆ మానవుడు దీక్షబూని, మనతోటి మధ్యనవుండి పోరాడి, అనుభవాలను గడించి, సిద్ధహస్తుడై, ప్రఖ్యాతిని పొంది మహాత్ముడైనాడు.

అందువలన మనం పూనికతో ఆర్థిక స్వాతంత్ర్యంకోసం, అత్యున్నతమైన మూల్యముల కోసం రాజకీయ పోరాటానికి దిగితే, మోహనదాసుని మహాత్మునిగా మార్చిన శక్తి మళ్ళీ రాకపోదు. ఇది సత్యం.

—కొరవ 8 వ పేజీలో



# అరమైకప్పు ఫకీరువా!

(కీ. శే. దుర్భా సుబ్రహ్మణ్యశర్మ)

[రౌండుటేబుల్ కాన్ఫరెన్సుకు వెళ్ళినపుడు 1931 లో గాంధిగార్ని చర్చిల్ 'హాఫ్ నేకెడ్ ఫకీర్' (half naked fakir) అన్నారు. శర్మగారు అందుకు కుపితులై వెంటనే ఈ క్రిందిపద్యాలు వ్రాశారు. సం జ రై.]

అరమైకప్పు ఫకీరువా! త్రిభువన వ్యాప్తోద్ధతాజ్ఞాన ఘా
ర్వార విధ్వంసన దక్ష బోధకిరణ ప్రాగ్భార భానుండవా!
అరరే, భౌతిక భోగలుబ్ధ విషయవ్యాసక్త పాశ్చాత్య ధీ
పరిపాకంబున కెక్కెలుంగనగు దేవా! తత్త్వభావోన్నతుల్.

అరమైకప్పు ఫకీరువా! లసదహింసాకార ధర్మంబు క్ర
మ్మఱ సర్విన్ వెలిగొల్ప మర్త్యజనికిన్ మైకొన్న బుద్ధుండవా!
తరమే పుణ్యసుధాప్రపూర్ణ భవదంతస్సత్త్వ సంపత్తి గ్ర
చ్చుఱ మెచ్చన్, బటుసంగరప్రణయి పాశ్చాత్య ప్రలాపోక్తికిన్.

అరమైకప్పు ఫకీరువా? పరదురూహ ప్రౌఢరాజ్యస్థితి ని
ష్ఠురితిన్ ద్రెల్లని దీపిముంప నరవేషంబూను నిత్యుండవా!
శరముల్ బాకులు నీటెలున్ గొనకయే పర్యాంగలోర్వి హృదం
తరమున్ గంపిలజేయనోపితి మహాత్మా! చిత్రచర్యానిధీ!

అరమైకప్పు ఫకీరువా? హృదయ పీఠాంతస్సదావాహి శే
శ్వర విన్యస్త సమస్తకార్యగతివా సద్యోగిచంద్రుండవా!
స్థిర, నిర్వ్యగ్ర దృఢ కార్యదీక్షయును, నైస్స్పృహ్యంబు నొండొక్కచో
బెరయంగంటిమె? వింటిమేమను? తపస్వీ! సత్త్వసంపన్నధీ!

అరమైకప్పు ఫకీరువా? పరతఁగీసాయత్త నానావనీ
శ్వర సేనాపదఘట్ట నార్భట దళత్ క్ష్మామండలీక్లేశ ని
స్తరణార్థై గృహీత మర్త్యతనుడౌ నయ్యాదిదేవుండవా?
యరసైకాలమె చెప్పుబో దొరలదన్ యుష్మత్ మహాత్మ్యోన్నతుల్.

—('సుబోధిని' నుండి)

# ఇందిరాగాంధీ విప్లవం: అమెరికా అవగాహన

ఆహా! మన భాగ్యరాశి వర్ధిల్లవలెనా? మన ఆర్థిక విధానం బ్రహ్మాండంగా ఫలించే సమయం రానేవచ్చినది. ఉదా:- అమెరికా-రష్యాలు మన ఆర్థికానికి వ్యతిరేకంగా మనలో బలీనం కావడానికి యత్నిస్తున్నాయి. మన ఆర్థిక విధానంలో, మన రక్షణలో మనకంటె ఎక్కువ శ్రద్ధను వారు చూపడం ముదావహం.

మన దేశంలో రేగిన ఇందిరాగాంధి విప్లవాన్ని మనలో కొందరు ఇంకా అపార్థాలు చేసుకుంటున్నారు గాని అమెరికా ఎంత చక్కగా దానిని అవగాహన చేసుకున్నదో గమనించారా? ఆ వైనం రాయటారు కేబిల్ ముఖతః విందాం:

కమ్యూనిస్టులు, రైటిస్టులనగా కన్సర్వేటివులు, లేక మిలిటరీవారు రాజ్యాన్ని వశపరచుకోకుండా దేశాన్ని కాపాడేటందుకు ప్రధాని ఇందిరాగాంధి ఆర్థిక విధానాలే మార్గం గనుక వాటికి మనం స్వాగతం పలకవలెను.

అమెరికాకు బ్యాంకుల జాతీయకరణ కార్యక్రమాన్ని నేనంగీకరించను. కాని ఇండియాలో ప్రభుత్వం మధ్యేమార్గమైనా వామపక్షం పైపుకు మొగ్గి, దేశంలోని అశేష ప్రజాసామాన్యపు అవసరాలను గమనించకపోతే, అందులోనుంచే రాబోవు సంక్షోభపు

## వారం వారం

— త్రిపుర

బీజాలు ఉత్పన్నం కాగలవు

మొదట ఆ సంక్షోభంలోనుంచి, కమ్యూనిస్టు ప్రభుత్వం రావచ్చును; పిమ్మట ఆ ప్రభుత్వ చర్యల ప్రభావాన్ని ఎదుర్కొనడానికి మిలిటరీవారే రాజ్యాన్ని చేబట్ట వచ్చును.

ఇందిరాగాంధి స్వేచ్ఛను ఆదరించే ప్రభుత్వంలో స్వేచ్ఛగా జరిగే ఎన్నికలలో గాఢమైన విశ్వాసం గల వ్యక్తి. సోషలిజం- కమ్యూనిజం రెంటికీ చాలా తేడా వున్నది.

ఇండియా ప్రభుత్వ వ్యవహారం పట్ల ఈ విధంగా, ఇంత లిబరల్‌గా అమెరికా వైఖరి పరివర్తన గావడానికి హేతువు? రష్యాకి మనం దగ్గిర దుర్తామవుతామనే భయం. అంతేనా?

ఇక రష్యా ధోరణిని గమనించండి.

చల్లగా కొంతకాలంక్రితం ఆసియా సమష్టి రక్షణ అనే పలుకుతో కొసిగిన్ మహాశయుడు కథ ఆరంభించాడు. మనం దానికి సూటిగా సమాధానం చెప్పలేదు. కారణం?

మన ప్రధాని ఆదివరకే ఆసియా సీమలను (మన పొరుగునవున్న వాటిని), ఆస్ట్రేలియా- న్యూజిలాండ్ దేశాలను పర్యటించి, అందరం కలిసి బ్రతుకుదాం, మనకు ఉమ్మడిగా అపాయాన్ని కలిగించే ఏ శక్తినైనా గట్టిగా ఎదిరింతాం' అని అందరిచేత అంతరంగికంగా అనిపించి వచ్చినది.

అంతట ఉమ్మడిగా అపాయాన్ని కలిగించేశక్తి చిక్కుల్లోపడిందని, ఒక దారి


—కొరవ 8 వ పేజీలో

PHILIPS

గొప్ప పేరు గొప్ప ధ్వని

ప్రపంచ కేంద్రాలన్నీ సుస్పష్టంగా వినడానికి
ఫిలిప్స్ పైనీరు: ముచ్చటైన మూడుబ్యాండ్ల రేడియో

ఇంట్లో వాడుటకు అందమైన సెట్టు



బయటవాడుటకు గొప్ప పోర్టబుల్ సెట్టు
రు. 328 లు.
(ఇతర పన్నులు అదనం)

ఫిలిప్స్ అమ్మకపుటనంతర సేవానదుపాయం. దేశంలో ఎక్కడనైనా గ్యారంటీ.

సాయినాథ్ అండ్ కంపెనీ,
ట్రంకురోడ్డు (ఫోన్ నెం 78) నెల్లూరు.

In the Court of the District Munsif of Adoni

E. P. 3/66. S. C. 389/64.

M. Mahanandi Reddy—D. H.
A. Nagappa —J. D.

NOTICE

Please take notice that the property mentioned in the schedule below will be Sold in public auction between 11-00 A. M. and 5 P. M. on 7-11-69 in the above court. Intending bidders are requested to be present.

SCHEDULE

House situate in the registration District of Kurnool and Sub-registration District of yemmiganur in the Village of Sugur bearing Door No. 11 of ward No. IV of Sugur Panchayat with the following particulars.

East : Rasta
West : House of D. Nagappa
North : Rasta
South : House of Mallamma
Upset price Rs. 350/-

—S. SIVARAJ SINGH, Advocate for Decree Holder.

In the Court of the District Munsiff, at BODHAN

O. S. No. 94 of 1969

The Nizam Sugar Factory Ltd., Shakarnagar, Through its Administrative Officer. —Plaintiff.

G. Sivasambi Reddy & Four others —Defendents

Sri Garlapati Seetaramaiah, S/o Kotaiah, aged about 40 years, Hindu, cultivation, R/o Pentakhurd Bodhan Tq. Nizambad (Dist) (D4).

Please take notice that the above mentioned plaintiff filed the above suit against you and some other defendents for recovery of money on the basis of agreement and pronote. The said suit stands posted to 13—10—69 for your appearance. As you are avoiding to take summons, it/is ordered that the notice be served on you by publishing in a paper. If you fail to apper on 13—10—69 the matter will be decided in your absence.

—G. SUBBA RAO, Advocate.

In the Court of the District Munsif at Bodhan

O. S. No. 95 of 69

The Nizam sugar Factory Ltd., Shakarnagar, Through its Administrative Officer —Plaintiff

K. Laxama Gonda & Four Others —Defendents.

Sri Darti Lingauna, s/o Lingaiah, aged about 40 years, Hindu, cultivation, R/o pentakhurd (D 2).. Sri G. Seetaramaiah, S/o Kotaiah, aged about 40 years, Hindu, cultivation, R/o Pentakhurd, Bodhan Tq. Nizamabad (Dt).

Please take notice that the above mentioned plaintiff filed the above suit against you and some other defendents for recovery of money on the basis of agreement and pronote. The said suit stands posted 10—10—69 for your appearance. As you are avoiding to take summons, it/is ordered that the notice be served on you by publishing in a paper. If you fail to appear on 10—10—69 the matter will be decided in your absence.

—G. SUBBA RAO, Advocate.


## స్త్రీలకళాశాల డెమాన్‌స్ట్రేటరు శ్రీమతి శేషారత్నం హత్య

# ఇంతకూ హంతకుడెవరు?

హంతకుడెవరు?

హత్య వుద్దేశ్యమేమి?

25 తేది రాత్రి నెల్లూరు మంత్రిపాల వీధిలో జరిగిన దారుణహత్యకు సంబంధించి, ఆనాడు వుత్పన్నమైన పై రెండు ప్రశ్నలూ, ఈనాటికీ ప్రశ్నలుగానే మిగిలిపోయివున్నాయి. హైదరాబాదు నుంచి వచ్చిన కుక్కలు 'క్లూ'లు ఏమీ ఇచ్చినట్టులేదు; వాటి కృషి సంతృప్తికరంగా వున్నట్టులేదు, ఆనాడు మొదలు ఈనాటి వరకు పోలీస్ అహోరాత్రులు జరుపుతున్న దర్యాప్తు చెప్పుకోదగిన ఫలితాలనివ్వలేదు. ఈ వూళ్లో వదంతులుమాత్రం వందలు వేలుగా వ్యాపకమవుతున్నాయి.

ఈ దారుణహత్య పట్టణ ప్రజలలో ఎన్నడూలేని ఆసక్తిని కల్గించింది. ఇది ఎవరు చేశారు, ఎందుకు చేశారు అని తెలియకపోవడం ఆసక్తిని మరీ అధికం చేస్తున్నది. వ్యాపిస్తున్న వదంతులు తికమక కల్గిస్తున్నాయి. శనివారంనాడు, అంటే 27 తేది హైదరాబాదునుంచి రెండు పోలీస్ కుక్కలు దిగాయి. ఈ హత్యోదంతం టవున్లో ఎంత సంచలనాన్ని కల్గించింది, ఈ కుక్కల వెంటబడిన వందల వేలాది జనమే



హత్య గావింపబడిన– నెల్లూరు స్త్రీల కళాశాల డెమాన్‌స్ట్రేటరు శ్రీమతి శేషారత్నం



తన ముగ్గురు బిడ్డలతో ఆలాజాలంగావున్న శ్రీమతి శేషారత్నం. హత్యాప్రయత్నానికి ఈ పసికందులూ గురియయ్యారు.



హతురాలు శేషారత్నం భర్త, అడ్వొకేటు వెంకటరత్నం

నిదర్శనం. కుక్కలు ఒకరోజంతా హత్య జరిగిన ఇల్లు, అగ్రౌండ్ పక్కయిళ్లలోనే తిరుగుతుండినాయి. కాని ఎవరో పోతుండగా చూదామని హతురాలితల్లి, సోదరుడు చెప్పిన స్థలానికి మాత్రం ఆ కుక్కలు పోలేదని తెలిసింది. తర్వాతరోజు చిన్నబజారు, కొరకానుగుండా నేరుగా దర్గామిట్టలోని పెద్దాసుపత్రికిపోయి, హతురాలి భర్త–అడ్వొకేటు వెంకటరత్నం పడక దగ్గరకు పోయి ఒకకుక్క కూర్చున్నది. అతని పడక హాస్పిటల్‌లో మరో చోటుకుకూడా మార్చి చూచారట. మార్చిన చోటుకుకూడా పోయి కూర్చున్నదట ఆ కుక్క. ఈ పోలీస్ కుక్కలు అంతకంటే ఏమీ ఆచూకీ తెచ్చినట్టులేదు. హత్యకు వుపయోగించిన ఆయుధం ఎక్కడ దాచబడిందోకూడా పసిగట్టలేకపోయాయి. కుక్కల వెంట జనం విపరీతం కావడంతో, అవి తమ పనిని సంతృప్తికరంగా నెరవేర్చలేకపోయిందని పోలీస్ అధికార్లు అభిప్రాయ పడినట్టుంది.

కుక్కలు నేరుగా పెద్దాసుపత్రికి పోయి వెంకటరత్నం పక్కన కూర్చోడానికి పెద్ద ప్రాధాన్యతేమీ లేదంటారు. అతని రక్తం ఆ మిద్దెమీద పడివుంది; రక్తంతో తడిసిన బట్టలు గుడ్డలూ వున్నాయి; హత్య జరిగిన వెంటనే వాళ్ళందరినీ తీసుకొనిపోవుటకు ఆ వీధినుండి వీధిలోకి వచ్చినచోట రక్తపు బొట్లు పడివుంటాయి; అదీగాక, హత్యాప్రయత్నానికి గురియైనవారందరి రక్తమూ అక్కడే పడివుంటుంది– ఈ ఆధారాలతో ఆ కుక్కలు నేరుగా హాస్పిటలుకు పోయివుంటాయి. అంతేకాని నేరపరిశోధనలో దీనికి ప్రత్యేక ప్రాధాన్యత లేదంటున్నారు. ఆ యితే హాస్పిటల్‌లో వెంకటరత్నమేకాక, అతని ముగ్గురుపిల్లలు కూడా చికిత్సపొందుతున్నప్పుడు ప్రధానంగా అతనివద్దకేపోయి ఎందుకు కూర్చున్నది అనేది మనం సమాధానం చెప్పలేని విషయం.

ఇది కుక్కల సంగతి. ఇక నేరం సంగతికివస్తే, ఆచూకీ తీయుటకు పోలీస్




కణత, మెడ దారుణంగా నరకబడిన శ్రీమతి శేషారత్నం మృతదేహం

విశ్వప్రయత్నం చేస్తున్నది. స్కాట్‌లెంట్ యార్డ్ శిక్షణపొందిన గూడూరు డి. ఎస్. పి. శ్రీ రామచంద్రన్ కూడా ఒకరోజంతా కావలి దర్యాప్తులో పాల్గొన్నారట. టవున్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ రమణయ్య, ఎస్. ఐ. శ్రీ జనార్దనరెడ్డి, డి. ఎస్. పి. శ్రీ నరసింహాగారలు ఆదేపనిలో వున్నారు. ఎస్. పి. శ్రీ రఘురామారావుకు ఇంకో ధ్యాసం వున్నట్టులేదు. టవున్ ప్రజలను భయభ్రాంతులను చేసిన సంఘటన కాబట్టి, హంతకుణ్ణి కారణాల్ని వెలికితీయగలిగితే ప్రజల భయాందోళనలకు ఆస్కారం లేకుండా పోతుందనేని వారి అభిప్రాయం. అందుకే వారు తమ సర్వశక్తిని వినియోగిస్తున్నారు.

ఈ హత్యకు దొంగతనం కారణం కాదనేది మొదట్నే తేలిపోయింది. న్యాయవాదవృత్తిలో వ్యతిరేకుల దురంతంగా వుండా అనేదానికీ కూడా ఆస్కారం లేదు. ఇక ఆస్తి సంబంధమైన తగాదాలు, ద్వేషాలు, క్రోధాలు ఏమైనా వున్నాయా అంటే అట్లాంటివేమీ కనపడుతున్నట్టులేదు. శేషారత్నం శీలవతి కాదా అంటే, ఆమెకు పుత్తమఇల్లాలనే పేరున్నది. వెంకటరత్నానికి వ్యతిరేకశక్తులేమైనా వున్నాయా అంటే, ఇంత దారుణ సంఘటనలకు దారితీయవలసినవేమీ లేవని అతనే చెప్తున్నాడట. ఇక భార్యాభర్తల మధ్య మనస్పర్థలేమైనా వున్నాయనే ప్రశ్న వున్నది. ఆ విషయం మళ్లీ పరిశీలిస్తాము. ఏ కారణము లేకుండా ఇంత పై కాదిక ప్రయత్నం ఎట్లా జరుగుతుంది?

హత్య జరిగిన తర్వాత శేషారత్నం చాలిపోయింది; మాటపలుకు లేదు. బిడ్డలు ముగ్గురూ స్పృహలో లేరు. ఇక దెబ్బలు తగిలినా తెలివిలో వుండినవాడు వెంకటరత్నం ఒక్కడే. మిద్దెమీద దడదడ శబ్దం విని పైకి మొదట పరిగెత్తినవాడు, వెంకటరత్నంతో మాట్లాడినవాడు శేషారత్నం సోదరుడు రమణయ్యట. ఏమిటిది అని అతనడిగితే, తనకేమీ తెలియదని వెంకటరత్నం జవాబు చెప్పారట. అందువల్ల ఈ హత్యకు సంబంధించి విశదంగా చెప్పగలిగిన సాక్షి వెంకటరత్నం. కాని అతనినుండి ఎటువంటి సమాచారమూ వస్తున్నట్టులేదు. మొదట మెడికల్ స్టేట్‌మెంట్ మరణవాఙ్మూలం తీసుకునే సమయం మొదలు ఈ క్షణం వరకు వెంకటరత్నం సహాయ పరారంభంలోనే వున్నట్టు చెప్తారు. తన భార్యను

(మిగతా 7 వ పేజీలో)



హత్యజరిగిన మిద్దెమీదిస్థలం— వెంకటరత్నం పడుకున్న నులకమంచం; శేషారత్నం పవ్వళించిన నేలమీదచాప. ఆ చాపకు వెనుకగా బిడ్డలు పడుకున్న గదిద్వారం వున్నది.



ముగ్గురుబిడ్డలు పడుకొన్నగది లోపలభాగం— రక్తసిక్తమైవున్న పడకలు

# బాపూ

( మొదటి పేజీ తరువాయి )

ఈనీ వారసుడు,
నీ పేరుచ్ఛరించేందుకయినా
అర్హతలేని అధముడు,
నీవు పుట్టిన రోజుకి నా తేర్లంటూ
నీకోసే నీరాజనాలంటూ
భక్తితన్మయుడై
భజనలు చేస్తున్నాడు:

కాని,
బాపూ,
నీ విటు లేసి చూడకు
పిచ్చిగురించి పట్టించుకోకు
పిడి పూజలను పరిగ్రహించబోకు—

అవును లే,
నామాటలు నీకు నచ్చినట్లులేదు
నీమోము బోసినవ్వుల నొలకబోస్తూ నేవుంది
నీ పెదాలు "సంభవామి యుగే యుగే"
అంటున్నాయి.

మళ్ళీమళ్ళీ రాకుండా నువ్వుండలేవు
మళ్ళీమళ్ళీ నిన్ను కాల్చి చంపకుండా వీడుండలేడు.

ఇది యిలా
చర్విత చర్వణంగా
సాగుతూనే వుంటుంది కాబోలు.
జగత్పిత మళ్ళీ శిశువై
వటపత్రశాయియై నిద్రించే వరకూ
జాతిపిత నీవు
జగత్తులోకి మళ్ళీమళ్ళీ రాకతప్పదేమో.

సరే,
క్రితంమారు చూడలేకపోయినందుకు
నాకూ నాతరంవాళ్ళకు
నీదర్శనభాగ్యాన్ని
కన్నుమూసేలోగా
కరుణించి కలిగిద్దువుగాని
ఆవచ్చేది త్వరగా రామరి.

——

# హంతకుడెవరు?

(6 వ పేజీ తరువాయి)


కసాయితనంగా నరికారు; మాటలుకూడా రాని తన ముగ్గురు బిడ్డలను తుదముట్టించటకు ప్రయత్నించారు; తన చేతినేళ్ళు తెగగొట్టారు— ఇంత ఘోరకలి జరిగినా అతను నిగ్రహంతో ఏ ఒక్క మాటా చెప్పకుండా ఇన్నిరోజాలమంది తొలగదోస్తున్నాడంటే, అదే పెద్ద అనుమాన కారణంగా పరిణమించింది. అతనిని కలసుకొని మాట్లాడిన వ్యక్తి ఒక్కరూ అతను శాసీ దాటిపెడుతున్నాడని అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. పోలీసూ అదే ధ్యయానికి వచ్చినట్లుంది అతనిలో విచారమనేది ఏ అణువులోను కనపడదని కలసుకున్నవారు చెప్పున్నారు. మనిషి నిశ్చింతగా, మామూలుగా, ఏ దారుణమూ జరగనట్లుగానే సరదాగా వున్నాడంటున్నారు. ఇతని ఈ అసాధారణమైన, ప్రకృతివిరుద్ధమైన, విడ్డూరమైన వైఖరి అందరినీ ఆశ్చర్యచకితులను చేస్తూ న్నది, అనుమానాలను దృఢతరం చేస్తు న్నది. ఇతని ఈ వైఖరికి కారణమేమి? అర్థమేమి? తానే హంతకుడు కావడం కారణమా? లేక ఆత్మీయులైనవారి నెవరినైనా కాపాడడంకోసం ఈ వైఖరి అవలంబిస్తున్నాడా? భార్యాబిడ్డలకంటే ఆత్మీయులెవరుంటారు? హంతకు లితరులెవరైనా అయితే, వారు పిల్లలను పరిమార్చ ప్రయత్నించవలసిన అవసరమేమిటి? హంతకుడు భర్తే అయితే భార్యను తుదముట్టించవచ్చుకాని, పసికందులైన పిల్లలేమిచేశారు? ఈ సందేహాలు కలగడం సహజం. వీటికి సమాధానాలు దొరకవలసివుంది.

ఈ సందర్భంలో పోలీస్ దాదాపు నూరనూటయాభైమందిని విచారణ చేసినట్లు ది. అందులో శేషారత్నం తల్లికూడా ఒకతె. ఈతల్లి కూతురు దాదేనరికి స్పృహ తప్పిపోయే స్థితికలిగి శైత్యోపచారాలు చేయవలసివచ్చిందట. ఈమెవల్ల ఏ సమాచారమూ లభింపవచ్చినట్టులేదు. హత్యా ప్రయత్నానికి గురైనవారిలో ఇద్దరు పిల్లలు ఏదో చెప్పాలంట అస్పష్ట ధ్వనికరణలో వస్తున్నాయి డి. కె. కెల్లు. కాలేజి లేబొరేటరీ అసిస్టెంటు ఒకరిని, బి. ఆర్. కాలేజి క్లర్కు పొకర్ని అంతరాగేట్ చేసినట్లుంది. ఒక్కమాటలో చెప్పాలంటే పూర్ణరూపంలో కాని, మరో రూపంలో కాని ఎవరెవరి పేర్లయితే వచ్చాయో వాళ్ళందరినీ పిలిచి విచారణ జరిపినట్లుంది పోలీస్. అంటే సరైన కారణాన్ని, సరైన వ్యక్తులను ఖచ్చితంగా నిర్ధారించుటకు సమగ్రమైన దర్యాప్తు జరుపుతున్నదన్న మాట పాపం! ఈ విచారణలో కొందరు ప్రజాదృష్టిలో తిరస్కారణగా అపోహలకు, అవమానాలకు గురికాక తప్పలేదు. గృహదారమనేది ఇటువంటిదే ఏమో!

అనుమానించబడుతున్నదానిని బట్టి భార్యాభర్తలమధ్య అంటే అడ్వొకేటు వెంకటరత్నం హతురాలు శేషారత్నం మధ్య, తీవ్రమైన మనస్పర్థలేవీ వుండలేదని; ఆ మనస్పర్థలు ఈ దారుణ హత్యకు దారితీసి వుండవచ్చునని తెలుస్తున్నది దీని నమ్మడానికి గట్టి ఆధారాలే దొరకాయనికూడా అంటున్నారు. వెంకటరత్నం గూడ ఆలోచనను ప్రతిబింబింపజేసే ఆధారాలు కూడా దొరకాయని అంటున్నారు అందులోనున్నది కావలసిన కొన్ని వివరాలూ లభించవచ్చు ఇక ఒకటి రెండురోజులలోనే అమానుషమైన ఈహత్యాపూర్వాపరాలు, అంతర్యాలు అన్నీ పూర్తిగా బయటపడవచ్చునేమో! పోలీస్ చాల అప్రమత్తంగా, జాగ్రత్తగా వ్యవహరిస్తున్నది. నెల్లూరు పోలీస్ ఈకేసు అంతు తేల్చగలదని విశ్వసించవచ్చు. —మా ప్ర. వి.



ఏ. సి. ద్వితీయ వర్ధంతి సభలో పువన్యసిస్తున్న హోంమంత్రి, శ్రీ జలగం వెంగళరావు, వేదికమీద కనపడుతున్నవారు— పద్మశ్రీ నాగయ్య, కొంగర జగ్గయ్య, మేయరు కోదండరామరెడ్డి.



నెల్లూరు జిల్లా ఆత్మకూరు తాలూకా తెలుగురాయపురం గ్రామ వాస్తవ్యులు శ్రీ వెన్నెలకంటి నారాయణరావు కుమార్తు, ఆగ్రామ కరణం శ్రీ అక్కరాజు సుబ్రహ్మణ్యం గారి మేనల్లుడు, హైదరాబాదు సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీషు లెక్చరరుగా వుంటున్న

## శ్రీ ప్రకాశం

M. A; D. T. E.

ఇంగ్లండునందలి యార్కు యూనివర్సిటీ (York Univ.)లో భాషా శాస్త్రంలో (Linguistics) డాక్టరేటు పట్టానికై చదువుటకు సెప్టెంబరు 29 తేదిన బొంబాయినుండి ఇంగ్లండుకు బయలుదేరివెళ్ళారు.

# వేలం ప్రకటన

నెల్లూరు జిల్లా, గూడూరు తాలూకా, గూడూరు గ్రామ కాపురస్తులు శ్రీ వనువలేటి సిద్దయ్యనాయుడుగారి వలన రావలసిన ఇన్కంటాక్సు బాకీ రు. 1,91,942/- లున్ను మరియు వడ్డీయు ఖర్చులు రాబట్టుటకు సదరు సిద్దయ్యనాయుడుగారి స్వాధీనములోనున్న ఈ క్రింది షెడ్యూలలో వివరింపబడిన స్థిరాస్తులు 6-10-1969 తేది ఉదయము 11 30 గంటలకు గూడూరు గ్రామములో తాలూకాఫీసువద్ద శ్రీ సత్యనారాయణమూర్తి యిన్‌కంటాక్సు యిన్‌స్పెక్టరు, టాక్సు రికవరీ స్క్వాడ్ నెల్లూరు వారిచే బహిరంగముగా వేలం వేయబడును. వేలమునందు పాల్గొనదలచినవారు యితర వివరములను వేలము ఆఫీసరుగారినుండి పొందవచ్చును.

షెడ్యూలు:—

(1) గూడూరు తాలూకా, గూడూరు మునిసిపాలిటీలో 12-వ వార్డులో నున్న అసెస్‌మెంటు నె. 4915 రు గల నివాస గృహము, ప్లింత్ ఏరియా 100 . 44 చ. మీ. (15 అంకణములు) మొత్తం స్థలము 456 . 88 చ. మీ. (68 అంకణములు)

(2) గూడూరు తాలూకా, గూడూరు మునిసిపాలిటీలో 12-వవార్డులో పై సదరు హరించిన బిల్డింగ్ నామకరణయున్న అసెస్‌మెంటు నెం. 420 రు అర్ధ సంవత్సరపు టాక్సు రూ. 206/- లు గల 646 చ. మీ. (96¾ అంకణములు) ఖాళీ స్థలము:- హద్దులు:- [తూ] కొంతవరకు రోడ్డు, కొంతవరకు సిద్ధంశెట్టి చెంగమ్మగారిమేడ వెనుకగల ప్రహరీగోడ [ద] కొంతవరకు 1-వ ఐటము ఇంటిగోడ, కొంతవరకు అల్లారెడ్డి సుదర్శనమ్మగారి యింటిగోడ [ప] అల్లారెడ్డి సుదర్శనమ్మగారి ఖాళీస్థలం [ఉ] సిద్ధంశెట్టి చెంగమ్మగారి తాటాకు మేడ, వెనుక ప్రహరీగోడ.

(3) గూడూరు తాలూకా, గూడూరు మునిసిపాలిటీలో 9-వ వార్డులో నున్న డోర్ నెం 72 రు, అసెస్‌మెంటు 4903 నెంబరు అర్ధ సంవత్సరం పన్ను రూ. 25/- ల స్థలము షుమారు 58 . 56 చ. మీ. ల్లు (8 అంకణములు) అందులోనున్న యింటి హద్దులు:- [తూ] సందుబీది [ద] శ్రీ టి వెంకటయ్యగారి ఇంటి ప్రహరీగోడ కొంతవరకు [ప] శ్రీ పి అనెయ్యగారి ఖాళీ స్థలము [ఉ] సందుబీది.

(4) నెల్లూరుజిల్లా, గూడూరు తా॥ గూడూరు నట్‌రికిస్వేషన్ తూర్పు గూడూ

రులో పెద్దచెలు శనవద్ద సున్న యీనాం మాగాణిభూమి.

| సర్వేనె. | విస్తీర్ణము హెక్టార్లు | యస్ట్రు. | సిస్తు |
|---|---|---|---|
| 645 | 0 380 | 0 - 95 | 6-78 |
| 647 | 0 008 | 0 — 02 | 0-18 |
| | 0 . 388 | 0 - 97 | 6-86 |

**పి. శ్రీరామమూర్తి,**
టాక్సురికవరి ఆఫీసరు - విజయవాడ.

## శ్రీ రామకృష్ణ లారీ సప్లయి బ్రోకరు ఆఫీసు
## స్టోన్‌హౌస్‌పేట-నెల్లూరు-2

ఆంధ్రప్రదేశ్ - తమిళనాడు వగైరా చోట్లకు అన్ని వేళలయందు లారీలు సప్లయి చేయబడును.

# హెచ్చరిక

ఇందుమూలముగా అందరికి తెలియజేయడ మేమనగా:- నెల్లూరుజిల్లా, ఆత్మకూరు గ్రామంలో యుండు ఇందిరా కాఫీ వర్క్సు ప్రొప్రయిటరు సోమిశెట్టి సుబ్బరాయుడుశెట్టి 22-9-1969 తేది ఇందిరా కాఫీవర్క్సు పార్టనరు ఎన్. వి. శేషయ్యగారికి కంపెనీకి లోబడవలసిన రావలసిన బాకీలు యావత్తు స్వాధీనము చేసినందున అతను ఇక్కడినుండి వెలిగొండ పర్వతశ్రేణిలో సంసారం యుంటూయున్నాడు. అంతకుముందుగాని, ఇకమీదటగాని అతను చేయు బాకీలు అనగా ఇందిరా కాఫీవర్క్సుమీద చేయు బాకీలకు నేను బాధ్యతనుగాను. పై తెలిపిన తేదివ్యవహారము అగ్రిమెంట్లుద్వారా వ్రాసుకొనడం జరిగింది.

కనుక దయచేసి బాకీ పాత ప్రొప్రయిటరు సోమిశెట్టి సుబ్బరాయుడుద్వారా కాని, లోగా మా గుమాస్తా ఎం. బి. రమణయ్యగాని, మా ఏజంటుగా యుండిన కలువాయి గ్రామ కాపురస్తుడు అమరా వెంకటసుబ్బయ్య ద్వారాగాని యివ్వవద్దని హెచ్చరించుచున్నాము

**యన్. వి. శేషయ్య,**
పార్టనర్ ఇందిరా కాఫీవర్క్సు
ఆత్మకూరు, 1-10-69.

## నెల్లూరుజిల్లా
## అఫిషియల్ రిసీవరు కోర్టులో

కానలి నట్‌కోర్టు ఐ. పి. నె 34/67 రు. యిన్నమూరి పెదనరసింహం - తండ్రి వెంకటనరసు - కందుకూరు - కందుకూరు తాలూకా — యిన్‌సాల్వెంటు.

పై నెంబరులో యిన్‌సాల్వెంటువల్ల రావలసిన బాకీలకు అనగా క్రెడిటర్లు తమ బాకీ బుజువుపత్రములను ఈ ఆఫీసునకు 10-11-69 తేది పగలు 2 గంటలలోగా దాఖలు చేసుకోవలయును. అట్లు దాఖలు చేసుకొనని బాకీదార్లకు దామాషా వచ్చి యివ్వబడదు.


—సి. సత్యనారాయణమూర్తి,
అఫిషియల్ రిసీవరు

## కందుకూరు డి॥ ము॥ కోర్టులో
## S. C. No. 57 of 1969.

దమ్మాల చెంచయ్య — వాది.
ద్వారం నారాయణస్వామిరెడ్డి
S/o రంగారెడ్డి — ప్రతివాది.
To: ప్రతివాది అనువారికి:-

పై నె. బరున వాది మీ పై షెడ్యూలు ప్రకారం రూ. 387-56 లు రాబట్టుకొనుటకు దావాచేసినందున నోటీసు నిమిత్తం 21-10-69 తేదికి వాయిదావేసియున్నారు. యిందు షమమై మీకేమైనా ఆక్షేపణ వున యెడల సదరు తేది పగలు 11 గంటలకు కోర్టుకుహాజరై ఆక్షేపణ తెలుపవలసినది.

—అలపాటి రాధాకృష్ణమూర్తి,
వాది అడ్వకేటు.

## వివాహమునకు — ముందు—వెనుక
## పోయిన యవ్వనమును తిరుగా పొందండి.

సంతానాది ఏ రకమైనను దిగులుపడవద్దు- పురుషత్వం తక్కువ ఇంద్రియబలహీనత, బాల్యంలో వృద్ధత్వం, స్వప్నస్కలితం, శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్కలితం, మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు, శృంగార రహస్య నిపుణులైన డా. సూరజ్ చౌదరిగారిని సంప్రదించండి

**సూరజ్ చౌదరి డిస్పెన్సరీ,** కో-ఆపరేటివ్ బ్యాంకు ఎదుట 16/112, ట్రంకురోడ్డు—నెల్లూరు

గాంధీజీ జన్మదిన - శతవార్షికోత్సవ సందర్భమున వారికివే మా హృదయపూర్వక జోహార్లు

* * *

మా రజతోత్సవ సంవత్సర ఫ్రీ ట్రాన్సిస్టరు స్కీము సెప్టెంబరు నెల డ్రాలో నెం. 3395 రు గెలుపొందినది.

**మాడరన్ స్టోర్సు**
డీలర్సు: బిర్లా, మెట్టూరు, D.C.M
**ట్రంకురోడ్డు—నెల్లూరు**
ఫోన్ : 421

మీ వంటలు తొందరగా, చౌకగా, శుభ్రంగా తయారు కావాలంటే 'లైకో' వాడండి.

ఆథరైజ్డు డిస్ట్రిబ్యూటర్సు:-
**రావు అండ్ గుప్తా**
ఏ. సి. బిల్డింగ్సు
ట్రంకురోడ్డు—నెల్లూరు

సబ్ డీలర్సు కావలయును.

## దరిశి డి॥ ము॥ కోర్టులో

S. C. No. 234/69

బిమ్మ వెంకటకోటయ్య. —వాది.

నన్నిదానము కళావతమ్మ —ప్రతివాది.

నన్నిదానము శ్రీనరామయ్య భార్య కళావతమ్మ అనేవారికి-

యీ నెంబరున దావా బాకీ వసూలు నిమిత్తం వాది దావా చేసినందున నోటీసు నిమిత్తం 22—10—69 తేదీకి వాయిదా వేసినారు. గనుక అందువిషయమై నీకేమైనా ఆక్షేపణలున్నయెడల వాయిదారోజు పగలు 11 గంటలకు కోర్టులో హాజరయి తెలుపుకోవలెను.

—లేగు బాలయ్య, వాది వకీలు.




కంఠం నొప్పులు తగ్గుతుంటె ఇదిగో

అమృతాంజనము

అమృతాంజన్‌లో శమనాన్ని కలిగించే 10 రకాల ఔషధాలు ఉన్నాయి. త్వరగా నమ్మకంగా ఉపశమనం కలిగిస్తుంది. అది కొంచెము రాచుకుని ఉంచుకుంటేచాలు ఒక సీసా చెంత ఉంటుంది. 70 ఏళ్ళు పైగ గడించిన అమృతాంజన్ విలువ. తలనొప్పికి, గొంతు జలుబు, ఇతర బాధలు, ఇబ్బంది కలిగించే నొప్పులకు అమోఘమైనది.

అతిసార్వ్య పరిశ్రమలో కావలసిన రక్షణలు. ఇటువంటి ఇతర బాధలకు శమనం కలిగిస్తుంది. ఇంట్లో ఒక అమృతాంజన్ సీసా ఉంచుకోండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు




అమృతాంజన్ క్రొత్తగా ... లభిస్తుంది. ... ఉంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్


### గాంధీజీ వ్యక్తిత్వ కీలకం

# సత్యవ్రతం - సత్యాగ్రహం

**ఆచార్య జె. బి. కృపలాని**

లోకానికి తాము కొత్తగా చాటేది ఏమీ లేదని గాంధీజీ తరుచు అంటూవుండేవారు. స్వంతంగా ఒక వర్గం అంటూ ఏర్పాటు చేసుకోవాలన్న తలంపు ఆయనకు వుండేది కాదు. తమకు అనుచరవర్గం అంటూ వున్నదని ఎన్నడూ చెప్పుకోలేదు. సత్యాహింసలన్నది ఎంతో ప్రాచీనమైనవేననీ, తాము కొత్తగా సృష్టించినవి కావనీ అన్నారు. మరి అలాంటప్పుడు ధావుకుడుగా ఆయన ప్రత్యేకత ఏమిటి? లోకంలో సమస్యల పరిష్కారానికి, ముఖ్యంగా, రాజకీయ, అంతర్జాతీయ రంగాలలో సమస్యల పరిష్కారానికి, ఆయనవల్ల జరిగిన ఉపకారం ఏమిటి?

సత్యాహింసలన్నది బహు ప్రాచీనమైన వన్నమాట నిజమే. వ్రవక్తలూ, సంస్కర్తలూ, ఋషులాది సామాన్య ప్రజలు సైతం నిజమాడేవారే. మరొవైపు తగు మాత్రపు సత్యమనేదిలేకుండా, లోకంలో అసత్యమన్నది వర్ధిల్లజాలదు. జనం యావన్మంది అసత్య వర్తనులే అయ్యే పక్షంలో, ఒకరికి వకొకరికి మధ్య మాటామంతీ ఏవీ వుండవు. ఎవరిమాట ఎవరూ నమ్మరు. అయితే, ఏదో ఒక సందర్భంలో తాము సంబంధాలు, లేక లావాదేవీలు ఏర్పరచుకునేవారు, అన్నమాట నిలబెట్టుకోగలరన్న ఉద్దేశం ప్రజలలో వుండటం మూలంగానే, ఒకరు చెప్పేది మరొకరు అంగీకరిస్తూ తటస్థిస్తున్నది. లోకం సాగుతున్నది.

వ్యాపారవ్యవహారానికి సంబంధించిన వృత్తి రంగంలో నూ ఎంతో మోసం, దగా జరుగుతూన్నవన్న విషయం అందరూ ఎరిగినదే. వ్యాపార రంగంలో ఇది మరీను. కాని, ఒక వ్యాపారస్తుడు మరో వ్యాపారస్తుడికి మాటయిచ్చాడూ అంటే, నోటు రాసి ఇచ్చినట్టే. అలా కానిపక్షంలో లావాదేవీలు ఏవీ సాధ్యంకావు. కేవలం నోటి మాటమీదనే, అనేకదేశాలలో కోట్లకొంది రూపాయలమేరకు వ్యాపారం జరిగిపోతూ వుంటుంది.

అంతర్జాతీయ దౌత్యనీతి కంటే గొప్పదిగా మరొకటి వుండబోదు. లోగడ ఒకప్పుడు కుదుర్చుకున్న ఒప్పందాలవల్ల, తమకు, తాము ఆశించినట్టుగా ప్రయోజనం కల్పించనప్పుడు, ఆయాదేశాలు ఆ ఒప్పందాలను కేవలం చిత్తుకాగితాలుగా పరిగణిస్తాయని చెవుతారు. అయినా ప్రతిరోజూ ఏవోదేశాలు ఒప్పందాలు ఏవో కొన్నిటిని కుదుర్చుకుంటూనే వున్నాయి. ఒకఒప్పందం భగ్నమవగానే మరొకటి తయారవుతూ వుంటుంది. లేనిపక్షంలో వివిధ దేశాలమధ్య సంబంధ బాంధవ్యాలకు తావేలేదు.

అయితే మరి, గాంధీజీవల్ల లోకానికి ప్రత్యేకంగా చేకూరిన దోహదం ఏమిటి? ఏవిషయంలో? సత్యాన్ని సత్యాగ్రహంగా మార్చటమే ఆయన ఘనత, ప్రత్యేకత. అసత్యాన్ని, అన్యాయాన్ని, దమననీతిని ప్రతిఘటించేందుకు, గాంధీజీ, ఈవిధంగా సత్యాన్ని ఒక ఆయుధంగా రూపొందించారు. ఒక గొప్ప శక్తిగా మార్చారు. నేటికీ నిజమాడేవారు లక్షలకొలది వున్నారు. కాని వారంతా అసత్యాన్ని ప్రతిఘటిస్తున్నారా? అన్నిరకాల మందిలోనూ, నిజం నిలబెట్టు కూడదాంత్రైతమ సుఖాన్ని, అవసరమైతే జీవితాన్ని త్యజించేందుకు సిద్ధపడేవారు మాత్రం బహుఅరుదుగా తటస్థపడతారు. కేవలం నిజంచెప్పేవారు- సత్యవాదులు అవుతారే కాని, వర్యవసానాలు వేటికైనాసరే సిద్ధపడి నిలిచే సత్యాగ్రహులు కాలేరు.

గాంధీజీ ఊహించినరీతిన, ఎవరైనా నిజానికి కట్టుబడి వుండారంటే, సత్యపరిరక్షణకు పాటుబడవల్సి వుంటుంది. అసత్యాన్ని ఎదిరించేందుకు, అప్పుడు వారికి సత్యమే ఆయుధంగా తయారవుతుంది.

గాంధీజీ ఊహించిన అహింస విషయంలో కూడా పరిస్థితి ఇంతే. మామూలు ప్రాపంచిక వ్యవహారాలలో హింసాకాండకు పాల్పడేవారు బహు కొద్దిమంది మాత్రమే వుంటారు. దైనందిన జీవితంలో వారు శాంతియుతంగానే వ్యవహరిస్తారు. ఇరుగుపొరుగువారితో ఎప్పుడో కాని తగవులాడరు. అదయినా వాగ్యుద్ధంగానే వుంటుంది. పొరుగువారితో అదేపనిగా కలహించేపక్షంలో, ఆ సంబంధాలు ఎవరూ వుంచేందుకే అస్కారంలేదు. లోకంలోని కోట్లకొలది జనాభా యావన్మంది, గాంధీజీ దృష్టిలో అహింసావాదులేనా? కాదు అనే చెప్పాల్సి వుంటుంది అయితే మరి వారి అహింసా ప్రవృత్తిలో ఏమిటి లోపం? ప్రతిఘటన గుణమే వున్నలోపమల్లా. గాంధీజీ తం పెట్టినది కేవలం అహింసాత్మకమైన ఉద్యమమే కాదు. అహింసాయుతమైన ప్రతిఘటన అది. పాపుల పరమయిన సహాయ నిరాకరణం.

అసలు గాంధీజీ, అహింసాయుతమైన ప్రతిఘటన గురించి ఎందుకు ఆలోచించవలసి వచ్చింది? ఇప్పటి లోకంపోకడ దృష్ట్యా, ఒకచోట హత్య జరిగితే, అందుకు ప్రతీకారంగా మరో హత్య జరిగే అవకాశం ఉంటున్నది. ఇందుకు మద్దతు లభిస్తూందనటంకూడా కద్దు. ప్రజాభిప్రాయం వ్యతిరేకంగా ఉండే పక్షంలో, రెండవ హత్య జరగకుండా చూడవచ్చు. దీంతో హింసను హింసద్వారా మాన్పలేమని స్పష్టమవుతుంది.

మరి హింస విషయంలో జరుగవలసిన దేమిటి? హింసను అహింస చేతనే తప్ప ప్రతిహింస ద్వారా ప్రతిఘటించరాదు. హింసకు ప్రతిగా హింస జరుగుతున్నది నిక్కమూ తటస్థిస్తూ ఉండేదే. అయితే, అహింసాత్మక ప్రతిఘటన విధానాన్ని పాటించే వారినుంచి గాంధీజీ ఆశించే అహింస అదికాదు. న్యాయం జరిగేట్టు చూడడానికైనా, మనం సాధువుగా వ్యవహరిస్తామే కాని, సాత్విక ప్రతిఘటనకు సాధారణంగా పూనుకోము.

గాంధీజీ నుంచి ఉత్తేజం పొందామని అనుకునే వారమయినా, కేవలం సత్యవాదులం మాత్రమేనని నా అనుమానం. మనం సత్యాగ్రహులం కాదు. మనం సాధు స్వభావులమే కాని సాత్విక నిరోధకులం కాదు. గాంధీజీ సత్యాగ్రహ సిద్ధాంతం కొంతభాగం మాత్రమే మనకు ఆమోదయోగ్యం కావటంవల్లో, స్వాతంత్ర్య సముపార్జన దరిమిలా, అందువల్ల ఉపయోగం లేకుండాపోయింది. సత్యాగ్రహాల లక్షణాలు మనలో లోపించాయి. అమెరికాకు చెందిన నీగ్రో నాయకుడు, మార్టిన్‌లూథర్‌కింగ్ గాంధీజీ వేసిన బాటను, మనకు మళ్ళీ చూపవలసిన పరిస్థితి ఏర్పడింది. తాను నమ్మిన ఆదర్శాల సాధనకోసం ప్రాణాలర్పించిన సిసలైన సత్యాగ్రహి ఆయన.

---

## వారం....వారం

(5 వ పేజీ తరువాయి)

దొంగదెబ్బ తాత్కాలికంగానైనా ఆశక్తి కలవాళ్ళని నిరోధించుకోవచ్చుననీ ఈ విధంగా లక్ష్యమైన వ్యవస్థలో ఇరికిన దేశాలన్నీ వుంటాయని బలపడివుంటుందనీ ఒక భావం కలిగింది.

ఆ సమయంలో రష్యా సమష్టి రక్షణ అనేసరికి మనకేమిటిలోటట, అమెరికా-రష్యాలు గ్యారంటీచేసే శాంతి పథకం ఆసియా సమష్టి రక్షణకు మూలం కాగలదని మనం అన్నాం. రష్యాను అవతలనుంచి కాపాడవలసిన అగత్యం అంతలో అమెరికాకు కన్పించలేదు. మనకైనా ముప్పుండు అవసరమైనప్పుడు రక్షణకై అడుక్కోవచ్చునుగాని తనదృష్టిలో అంతర్జాతీయంగా తన వైరినిఇంబిలవరచే మన పట్ల నేటినుంచీ ఔదార్యం చూపటం అమెరికాకు సహజమనిపించలేదు.

కాని రష్యన్లు ఒక పర్యాయం ఏదైనా సంకల్పించారంటే, ఆ పట్టువీడరు. పదేపదే, దానిని జీవైనస్కదల్లా, సంప్రదింపులలో తెస్తూనే వుంటారు. మొన్న మన విదేశాంగమంత్రి దినేశ్‌సింగ్ మాస్కోలో దీర్ఘమైన చర్చలు జరిపి వచ్చేటప్పుడు మళ్ళీ కోసిగిన్, బ్రెజ్నెవ్ 'ఆసియాసమష్టి రక్షణ మరువకండి!' అని చెప్పి పంపినారు.

దినేశ్‌సింగ్ తన వ్యావహారికశక్తిని ప్రదర్శించాడు. చిలకపలుకులవలె ఆసియా సమష్టి రక్షణఅనే మాటను వల్లించినాడు. అందులో ఏమున్నది? ఒకర్నిచూచి ఒకరు భయపడకుండా, హాయిగా, కలహం లేకుండా, ఒకరిపై ఒకరు దూకకుండా వుంటారు దీని ప్రకారం! అంటే తాష్కెంట్ ఒప్పందం వంటిదా? లేక మునుపటి బాండుంగ్ పంచశీల ఒప్పందం వంటిదా?

ఈ ఒప్పందం మిలిటరీ పాక్టు కాదు.

ఆ పీకింగ్ లింగులు ప్రతిపాదించే పద్ధతులను కమ్యూనిస్టులు అనుసరిస్తారా?

మరేమిటిది? ఎవరిని కలుపడానికి? ఎవరిని ఎదిరించడానికి?

ఎదిరించడమా? ఆ ప్రసక్తే లేదు కలియడమా, అవును, అందరం కలసివుందాం.

అనగా? ఆయాదేశాల రాజ్యపద్ధతులు భిన్నమైనా వాటిని కల్పి, సమయం (అపాయం) ఆసన్నమైనపుడు రష్యా అదుకుంటుంది. ఇందుకై ఇటు ఇరాన్, ఆఫ్గన్ రాజ్యాలను పేకుతున్నూ, ఇటు హిమాలయరాజ్యాలకుసైతం చేరువగ వుండడానికి రష్యా ప్రయత్నిస్తున్నది. సిక్కిం, భూటాన్ స్థితిగతులలో శ్రద్ధ వహిస్తున్నది. శ్రద్ధ అంతేగాని, చైనావలె జోక్యం చేసుకోదు! ఆ భేదాన్ని సూక్ష్మబుద్ధితో కనిపెట్టండి

ఇదంతాచూస్తే బెర్నార్డ్‌షా నాటకాల జ్ఞప్తికి వస్తున్నది. అందులో నాటకం రవ్వంత ఉపోద్ఘాతం కొండంత.

రష్యా ఎందుకు గొంకతిక గుడు ఆసియా సమష్టి రక్షణ తలపెట్టినది? గిట్టనివారం టారు-చైనా భయంవలన. గిట్టేవారంటారు- లోకసంరక్షణార్థం. కమ్యూనిస్టు పరిశీలకులంటారు-చైనా తన్ను దిగ్బంధం చేస్తుందనేభయం రష్యాకు లేదుగాని ఎందుకైనా మంచిదని ముందు జాగ్రత్త పడుతున్నది.

ఇక అమెరికా - రష్యాలకు తలనొప్పిగా మారిన చైనా ఏమంటుంది? మన యిరుగుపొరుగు దానికి శ్రద్ధ తగ్గలేదు. మనం టిబెట్ సమస్యపై గొడవచేస్తూ వుంటే కాను ఆ టిబెట్‌లోని ఆక్రమణాత్మను మక్కిస్తుంది. అతే, ఇందువలన మనకు ఉపకారమే కలగుతుందటు-వమ్ము, నష్టంపో!

ఆక్రమణాత్మ పరదలపరిరక్షణకు ఆహారం గావడంలేదు. మూలంలోనే కొంత పొరుగల మార్గాన్ని మరొకవైపుకు మరలిస్తే మనకు పరపతియంతగ్గవచ్చును. మన వి. యల్. రావ్ ఆశయానికి అదే ఆధారం కాదో!

ఈ విధంగా అమెరికా-రష్యా-చైనాల ఆశీర్వాదంపొంది మనం వర్ధిల్లుతున్న వారము. జై హింద్! జై జగత్!

---

## మహాత్మా

(5 వ పేజీ తరువాయి)

అదే నిజమైన గాంధి స్మృతిదివ్వం. లౌకిక స్మారకాలు కేవలం సంకేతాలు. కాని గాంధి మార్గానికి నిజమైన స్మారకం మన రాజకీయాలను పరిశుద్ధం చేయడానికి మనకుగలిగే స్థిరసంకల్పం.

''అక్షరాలా నన్ను అనుసరించండి. నన్నే కొలవండి నా ద్వారానే మీకు మోక్షం'' అని మహాత్ముడు మనలను ఎన్నడూ కోరలేదు. ''నిన్ను నీవు తెలుసుకో! శక్తిని పొందిపోరాడు. భయపడి పారిపోకు. నీ ఆత్మశక్తి నీకు పెట్టనికోట!'' అని మనలను గాంధీజీ సర్వదా హెచ్చరించేవాడు.

మన స్వరూపాన్ని ఒకసారి అద్దంలో చూచుకొని, దానిని సరియైన వ్యాయామం ద్వారా చక్కదిద్దుకోవడం మన కర్తవ్యం. అదే గాంధి మార్గం. కాదంటారా?

---

## పంచాంగం

### వర్షం

అక్టోబరు 4 తేది మొదలు 11 తేది వరకు అయ్యాప్రాంతం వర్షసంభవం.

### హస్తకార్తె

సెప్టెంబరు 27 తేది పగలు 10-21 గం మొదలు అక్టోబరు 10 తేది రాత్రి 11-06 గంటల వరకు హస్తకార్తె.

### మహాలయ అమావాస్య

అక్టోబరు 11 తేది శనివారం మహాలయఅమావాస్య

### అక్టోబరు తిథులు

| | | | |
|---|---|---|---|
| 4 | శని | నవమి | పూర్తి. |
| 5 | ఆది | నవమి | ఉ. 6-30 గం.వ |
| 6 | సోమ | దశమి | ఉ. 8-42 ,, |
| 7 | మంగళ | ఏకాదశి | ఉ. 10-27 ,, |
| 8 | బుధ | ద్వాదశి | మ. 11-57 ,, యతీనాం మహాలయం. |
| 9 | గురు | త్రయోదశి | మ. 1 09 ,, |
| 10 | శుక్ర | చతుర్దశి | మ. 2-00 ,, |

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.


## ఇల్లు అమ్మబడును

నెల్లూరు టౌను మధ్యభాగమునందలి నెల్లూరు ప్రాంతపు ఎదురుగా వీధిలో డోరు నెం. 16/243 రు 21 అంకణములు- మిద్దె, బావి, కొళాయి, లైట్లు అన్ని సౌకర్యములున్నవి వివరములకు:-

ఇల్లు సొంతదారు:-

వెంకటలక్ష్మి,

(అడ్రెసులో అడగండి).

# చిత్ర జగత్

కాలమ్ బ్రహ్మానందరావు

## ★ 'మనుషులు మారాలి' - నిజమే; కాని తెలుగు మనుషులు మారుతారా?
## ★ పాతవారు పరుగెత్తలేక పోతున్నారు - యువకుల్లో కృషిచేసే ఓపికలేదు
## ★ అనిత నాయికపాత్ర: కాంతారావు సాహసానికి నిదర్శనం
## ★ రంగారావుకు మరొక రౌడీపాత్ర!

### 'మనుషులు మారాలి'!

మళయాళంలో విజయాన్ని చేకూర్చిన 'తులాభారం' చిత్రానికి తెలుగులో 'మనుషులు మారాలి' అని పేరుపెట్టారు. మనుషులు మారాలి. నిజమే తెలుగు మనుషులు మారుతారా? అనిపిస్తోంది!

తెలుగు ప్రేక్షకుడి మనస్తత్వం విచిత్రమైంది. మళయాళదేశంలోవలె మనవాళ్ల విజ్ఞానవంతులు కారు. అక్షరాస్యత అక్కడ కన్నా తక్కువే! వాళ్ళు చాలా 'ఫార్వర్డ్' అని వాళ్ల చిత్రాలే చెప్తున్నాయి! ఇటీవల 'మూలధనం' అనే మళయాళ చిత్రం వచ్చింది అది కేవలం రాజకీయ నినాదాలతో కూడినది! దానిని వారు ఆదరించారు. 'కళ్ళి చెల్లమ్మ' అనే వాస్తవికతా చిత్రాన్ని ఆదరించారు. వాళ్ళల్లో పురాణాలూ, జానపదాలు లేవు. ప్రోగ్రెసివ్‌గా వుండాలి!

అయితే - మనకు అలాంటి నియమమేమీ లేదు. ఈనాడు నిర్మాతల లెక్కల్ని బట్టి చూస్తే జానపదచిత్రాలకి దోకాలేదనిపిస్తోంది. సాంఘిక చిత్రమయితే చెప్పలేం! మహానటులు నటించినా ఒక్ మంటున్నాయి! 'ప్రోగ్రెసివ్ టాలెంట్' మన ప్రజలకు లేదనిపిస్తోంది! మనకు కావలసింది చాచా! నవరసాలు కలిసి వుంటేనే ఆదరిస్తాం! నవరసాలు కలిసింది వాస్తవికతకు దూరంగా వుంటుంది. అలాంటి చిత్రాలే విజయం పొందుతున్నాయి!

మన ప్రజల్ని మన నిర్మాతలు నమ్మలేకనే గ్యారంటీ గల జానపదాలనే ఎన్నుకుంటున్నారు.

ఈ మధ్య ఒక నిర్మాతతో మాట్లాడుతుంటే ఆయనొక విషయాన్ని చెప్పాడు.

'ధనవంతుల్ని తిడూ - పేదవాళ్ళ న్యాయం కోరే సినిమా కథలుంటే తప్పక ఆదరిస్తారు! నిజమేనేమో ననిపిస్తోంది! ఇటీవల విడుదలైన 'అస్తులు - అంతస్తులు' చిత్రం ఈ సూత్రంమీద ఆధారపడిందే! 'అత్తగారు కొత్తకోడలు' చిత్రం కూడా యీ పద్ధతిలో నడిచిందే! అయితే అక్కడ కోడలు వద్ద అత్తగారిని వరిద్దుకుంది!

అయితే యివన్నీ మన తెలుగు రచయితల ఒరిజినాలిటీ అని మీరు భ్రమిస్తారేమో! కాదు. అరవ వారి దగ్గరున్నది అరువుతెచ్చుకున్న విజ్ఞానమేయిది!

తెలుగులో మనకు ఒరిజినాలిటీ మృగ్యం! ఇప్పుడే 'ఏకవీర'ను నిర్మించారు! చూద్దాం!

### పాత - కొత్తలు

ఇవ్వాళ రాజకీయాలు గందరగోళ పరిస్థితుల్లో వున్నాయి. యువతరానికి - అంతకుముందు తరానికి మధ్య జరుగుతున్న సంఘర్షణ యిది! ప్రధానమంత్రి యువతిరానికి నాయకురాలైంది! యువతరంతో కొల్లలతో పరిగెత్తలేని ముసలివారు తోక ముడుచుకోవటం మంచిద నిపిస్తోంది!

ఇది సినీమారంగంలో నూకా వినిపిస్తోంది. అలనాటి బి. ఎన్. రెడ్డి, కె. వి. రెడ్డి, పుల్లయ్య, కామేశ్వరరావులు యీనాడు అంత డిమాండ్‌లోలేరు సరికదా ఈనాటి యువకులకు అవసరమైన 'స్పీడ్'ను చిత్రాల్లో చూపించలేక పోతున్నారు. వారి పంథాలూ, బాణీలు మారిపోయాయి. కాలంతో వారు పరుగెత్తలేక పోయారు!

తర్వాతివారు మధుసూదనరావు, రామచంద్రరావు, చాణక్య, శేషగిరిరావులు దానులు రంగంలోకి వచ్చారు. అలాగే నటీనటులుకూడా! పాత హీరో లిద్దరికీ డిస్ట్రిబ్యూటర్స్‌మీద 'హోల్డ్' వుంది కాబట్టి యింకా నిలబడ గలిగారు.

ఈ తరం జనంలో 'ఎవర్నూ' లేదు. కృషిచేసే ఓపికలేదు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని పదికాలాలపాటు నిలబడి తమ సామర్థ్యాన్ని నిరూపిద్దామనే దీక్షలేదు! ఇవన్నీ వారి చిత్రాల్లో కనిపిస్తుంటాయి కాబట్టే ప్రజలకు కూడా వీరి గౌరవాభిమానాలు లేకుండా పోతున్నాయి! ప్రజలను నమ్మకరించలేక పోతున్నారు. కొంత పాలోయింగ్‌ను ఏర్పాటు చేసుకోకపోతే ఎక్కడా ఎవ్వరు నిలబడలేరు! దీనికి కృషికావాలి!

### గండరగండడు

జానపద హీరో కాంతారావు నిర్మాతగా విజయం తగిలించుకోక పోయినా, ఆయన సారథ్యంలో నంజీవనీ ఫిలింస్ బ్యానర్‌లో కె. ఎన్. ఆర్. దాను దర్శకత్వాన ప్రసాద్ స్టూడియోలో చిత్రాన్ని ప్రారంభించారు. ఈ చిత్రంలో అనిత కథానాయికపాత్రను ధరిస్తోంది. 'సంసారం' లో గుడ్డిపిల్ల పాత్రను ధరించిన ఈ అమ్మాయికి హీరోయిన్ పాత్ర నివ్వటం కాంతారావు సాహసానికి నిదర్శనం. అయితే - విజయలలితపాత్ర పెద్దదని, ఎక్కువకథ ఆమెమీద నడుస్తుందని అంటున్నారు. కృష్ణమోహన్ రాసిన కథకు బి. కె. మూర్తి సంభాషణలు రాశాడు.

### బందిపోటు రంగారావు

'మొనగాళ్ళకు మొనగాడు' చిత్రంలో బందిపోటు వేషం వేసినదిమొదలు రంగారావుకు అలాంటివేషాలే వస్తున్నాయి. ఇటీవల విడుదలైన 'జగత్ కిలాడీలు' చిత్రంలో అదేమాదిరి వేషంవేశాడు.

తమిళంలో 'చక్రం' అనే చిత్రం విడుదలైంది. అందులో బందిపోటుగా వి. వి. ఎం. రాజా నటించాడు.

ఇప్పుడాచిత్రాన్నే తెలుగులో తీస్తూ కూడా ఆ పాత్రను మార్చి రంగారావును పెట్టబట్టి - ఆతనికి తగ్గట్టుగా కథను, పాత్ర పోషణను తీర్చిదిద్దారు.

ఎంతమార్చినా రంగారావు పాతఫక్కీలోనే నటిస్తే బాగుండదు. కొత్త వెరైటీ యివ్వాలి. ఆ మాత్రం శక్తిసామర్థ్యాలున్న నటుడేకాబట్టి ఈ సూచనచేస్తున్నాం.

---

## గాంధీజీ

(10 వ పేజీ కొరకు)

పోయి పాకిస్తానుకు అప్పగించిన తెలివి తక్కువకు ముఖ్యముగ ఎందెందా ఎగిరే విదేశాలలో బనానరే కనిన గౌరవప్రదమైన శిక్ష తప్పకుండేదే.

గాని మానవునను దేవుళ్లనుగా మార్చి గాని ముందు టెంకాయలను కొట్టి వెనుక గోతులుత్రవ్వే మన ముదనష్టపు జాతికి దూరాలోచనకు ఎంత దూరము! గాంధిగారి యెడల మన అపచారముకూడ అటువంటిదేకదా! మన నాయకులకందరికి ఆకలియున్నపుడు తిరునాళ్లకు పోయిన పిమ్మట ముంగమూరు పాటు మరుగు.

### నేడు గాంధిగారు జీవించివుంటే

ఏమిజరిగియుండేదో వూహించలేము తనవాటి దినవాళ్లను జనులను ఎట్లు స్వాధీనపరుచుకొనునో చెప్పలేము. పాకిస్థాన్ చీనా యుద్ధాలను ఎట్లు ఎదుర్కొనియుండునో దురూహ్యము. బహుశ ఆ మరణాంత నిరశనదీక్ష జరిగియుండేవి. "పిచ్చిగాంధి చనిపోయినా పరవాలేదులే" "ఇవన్నీ ఆయనకు అలవాటేలే" "అరవైఏండ్లు దాటిన తరువాత అవతరంశం" "శతవృద్ధుకు ఎందుకయ్యా ఈ రాజకీయాలు?" "గాంధిమహాత్ముడు మంచివాడే, కాని" "పాపం మహాత్ముడు" "చంద్రుడిలో మచ్చపోయిందా ప్రతుక్కాల్లో లంచాల పోవడానికి" "దీనికంతా ఈ కాంగ్రెను......లేనయ్యా కారణము" అని పరిపరివిధాల ప్రజలు అనుకొనేవారు కాబోలు. కాని స్వర్గానమూహం అంత చులకనగా మహాత్ముని త్రోసిపేసివుండరు. స్వార్థము రవంతకూడ ఎరుగని మహానుభావుం దరిద్రనారాయణుము మరువరు.

గాంధిమహాత్ముని భౌతిక శరీరాన్ని నశింపజేసింది నాథురామ్ వినాయక్ గాడ్సే, ఆయన జీవిత రహస్యానికి విలువ నిలుకేకుండ చేసినది నేటి 60 కోట్ల భారతప్రజలు.

---

## గాంధీ - పూలు

(4 వ పేజీ కొరవ)

కుంటున్నాము. కూరగాయల మొగ్గల్లోకూడా అందం వుంటుందని మనం నేర్చుకోవాలి

అంతే, ఆ మరుక్షణమే అబిర్లా బంగళాలో కాళ్ళాలికంగానైనా పూలతోట తవ్వేసి వాటిస్థానే కూరగాయల మొక్కలు వెలిశాయి.

మనిషి ప్రాథమికమైన అవసరాలు తీరినప్పుడే అలంకారప్రాయమైన పూలందంచూచి ఆనందించగలడు. పొట్ట నిండినవాడికే పూలషోకు అందంగా వుంటుంది; పొట్ట మాడుతుంటే పూల అందం ఎట్లా ఆనందించగలడు? ఆకలితో అలమటించేవాడికి ప్రతిపువ్వూ వొక శత్రువు, కూరగాయే అతడి మిత్రుడు. పువ్వులు అతడి ఆకల్ని తీర్చలేవుగదా!

గాంధీగారు పూల అందానికి విరోధి కాదు; పూలమొక్క సామాన్యమానవుడి ఆహారాన్ని దురాక్రమణ చేసేదిగానే కనపడుతుంది - అట్లాంటిది గాంధీజీ నైతికబద్ధమైన 'ఆనందతత్వం'.

ఈ దశలోనే తన 'హరిజన్' పత్రికలో గాంధీగారు పూలమొక్కలపై యుద్ధం సాగించాడు.

'అన్ని పూలతోటల్లో కూరగాయల మొక్కలు పెంచడం జరగాలి. ఈ సందర్భంలో ప్రధానంగా వైస్రాయి, గవర్నర్లు, మంత్రులు వగైరా ప్రముఖుల బంగళాలు ముందు ఇందుకు మార్గదర్శకత్వం వహించాలి.'

* * *

'ఈనాడు దేశం తీవ్రమైన ఆహారకొరతను ఎదుర్కొంటున్నది. వేలాదిమంది ఆకలితో అలమటిస్తుంటే కంటికి ఇంపుగా వుంటుదీ, చిరికి అలంకారంగా వుంటుదీ అనే తత్వంతో పూలతోటలు పెంచడం భావ్యంగా వుంటుందా? వాటిస్థానే ఏవైనా చిన్న పైర్లు తిన పదార్థాలు, కూరగాయలు పెంచితే ఎంత వుపయోగంగా వుంటుంది? కూరగాయలు పెంచాల్సిన చోట రోజా పూలు చూచినపుడు ఆ రోజాపువ్వులు నా కళ్లకు ముళ్ళుగుచ్చుకుంటున్నట్లుంటుంది.'

. . .

'అన్ని పబ్లిక్ గార్డెన్లలో కూరగాయలు పెంచేటట్లు విరిగా వొక చట్టం ప్రవేశపెట్టాలి. ప్రతిమున్సిపాల్టీలో కోటమూలలం పెంచే గార్డెన్లు మైదానాల్లో కూరగాయలు పెంచాలి.

. . .

ఎస్. ఎస్. అగర్వాల్ చెప్పేవారు. సేవాగ్రామ్‌లో వుంటుండగా సాయంత్రం నడకకు వెళ్ళి వచ్చినప్పుడు కస్తూరిబా గాంధీజీకి కాళ్లు కడుక్కునేందుకు బక్కెట్లో నీళ్ళు పెట్టేవారట. కాళ్ళు కడుక్కున్న తర్వాత ఆ నీళ్లను దొడ్లోవున్న రోజా మొక్కల పాదుల్లో పోసేదట. అదిచూచి గాంధీజీ: "మనదేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆహారకొరత దృష్ట్యా మన ఆశ్రమంలో రోజాచెట్లు పెంచడమనేది విలాసప్రక్రియ. వాటిస్థానే గోధుమ మొక్కలు పెంచడం అవసరంకాదా?" - అన్నారు. అంతే మరురోజే వాటిస్థానే గోధుమ మొక్కలు వెలిశాయి. గాంధీగారి ఆలోచనలు అట్లా వెళ్ళేంయి!

---



నెల్లూరు - మూలస్థానేశ్వర నాట్యమండలివారు "మూగపిల్ల" - "రెండు రెండ్లు ఆరు" నాటికలను ప్రదర్శించారు. ఆ నటవర్గం: కాంతో కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ప్రసాద్, రామమూర్తి; కూర్చున్నవారు - తిరుపతూరు సుబ్రహ్మణ్యం.

---

## 'ఆయన వున్నచోటే ఆలయం, నడచినచోటే పుణ్యక్షేత్రం'

-జవహర్‌లాల్ నెహ్రూ



### "ఆంధ్రులు నన్ను ముగ్ధుణ్ణిచేశారు"
### ఆంధ్రదేశం, ఆంధ్రప్రజలనుగూర్చి మహాత్ముని ప్రశంసలు

"ఆంధ్రులు పౌరుషవంతులు. ఉత్తమ సాంప్రదాయంకలవారు. మతంమీద నమ్మకంకలవారు, త్యాగానికి వెనుదీయనివారు. వారినుంచి దేశానికి ఒనగూడవలసిన మేలు ఎంతైనావుంది.

"ఆంధ్రదేశం శక్తివంతమైనది. ప్రజలు శక్తివంతులు, దేశభక్తులు, ప్రతిభావంతులు, ఉదారులు, ప్రేమాభిమానవిధులు. తమరాష్ట్ర భవిష్యత్తుపైనా, దేశ భవిష్యత్తుపైనా పరిపూర్ణ విశ్వాసంగలవారు"

"ఆంధ్రులు నన్ను ముగ్ధుణ్ణిచేశారు. వారు కష్టపడి పనిచేసేస్వభావముకలవారు. వారికి తగినన్ని వనరులున్నాయి కవితాత్మవుంది విశ్వాసమువుంది త్యాగశీలంవుంది. ఆంధ్రదేశము చేనేతకు, నూలు వడుకుటకు అపారమైన అవకాశాలున్నాయి. మేలిరకం ప్రత్తి వుత్పత్తి అవుతున్నది. భూములను సస్యశ్యామలంచేసే రెండు పెద్దనదులున్నాయి. చారిత్రికంగా ఒకప్పుడు ప్రసిద్ధిగాంచిన రేవుపట్టణాలువున్నాయి.

"యంగ్ ఇండియా"

1925 ఏప్రిల్ 13 వ తేదీ.

**తాడేపల్లిగూడెం డిస్ట్రిక్టు మునసబు కోర్టులో**

**Narsapur Subcourt File**

**O. S. 45 of 67 E. P. 278 of 68**

వల్లా సుబ్బమ్మగారు —వాది.

గాదిరాజు వెంకటసుబ్బారాజుగారు వగైరా —ప్రతివాదులు.

పై నెంబరు డిక్రీదారుకిగాను 1-వ ప్రతివాది గా. యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి పైకోర్టువారియెదుట 22-10-69 తేది ఉదయం 10 గంటలులగాయతు వేలం వేయబడును.

వేలం ఆస్తి వివరం: ప. గోదావరిజిల్లా తాడేపల్లిగూడెం తా॥ గణపవరం స. రి. వేల్పు మండలపర్రు గ్రామం తా॥ 1-వ ప్రతివాదితాలూకు 1-వ ప్రతివాది స్వాధీన హక్కు భుక్తముగల స్థిరాస్థి వివరం:

| | రి. స. నెం. | | య | ట్లు |
|---|---|---|---|---|
| 1. పి. వల్లూ | 183 | పూరా | 3 | —21 |
| 2. ,, | 162/2 | పూరా | 3 | —55 |
| 3. ,, | 66 | పూరా | 4 | —65 |
| 4. ,, | 163 | పూరా | 3 | —79 |
| 5. ,, | 164 | పూరా | 1 | —93 |

వరా: పై ఆస్తియొక్క కిమ్మత్తులు, పాట మొత్తంలు వగైరాలు వాది అడ్వకేటుగారి ఆఫీసులోగాని కోర్టు నాజరువల్లగాని తెలుసుకొనవలెను.

—బి. వెంకటరత్నము,
వాది అడ్వకేటు.

# వేలం నోటిసు

కావలి కోఆపరేటివ్ హౌస్‌బిల్డింగు సొసైటి లిమిటెడ్ నెం. బి 296, కావలి – వాది.

కేతిరెడ్డి వెంకారెడ్డి —ప్రతివాది.

16-10-69 వ. 11గం. శ్రీ కేతిరెడ్డి వెంకారెడ్డి తాలూకు ఈక్రింది షెడ్యూలు దాఖలా మిద్దెయిల్లు, స్థలమును కోఆపరేటివ్ సేల్ ఆఫీసరుగారి కావలి కోఆపరేటివ్ హౌస్ బిల్డింగు సొసైటీ ఆఫీసువద్ద బహిరంగవేలము వేయుదురు. కొనదలచిన వారు పాటలో పాల్గొనవచ్చును.

—: స్థిరాస్తి వివరము :—

నెల్లూరుజిల్లా కావలి మున్సిపాలిటి బిట్ II లో సర్వే నె 1922-1-4B/1 రు వట్టా నె 111 రు దాఖలా స్థాయికు హద్దులు: [తూ] పేరూరు పేరయ్య, మునిగిపూడి లక్ష్మీనారాయణయ్యగార్ల స్థలం [ద] పొలిసెట్టి వెంకయ్య స్థలము [ప] గుమ్మా రమణమ్మ స్థలం [ఉ] మున్సిపల్‌రోడ్డు పై హద్దులలోని 70 అం. స్థలము, మిద్దె యిల్లు

—వై. పి. అల్వారుశెట్టి.
ప్రెసిడెంటు.

# వేలం నోటీసు

కావలి హౌస్‌బిల్డింగు సొసైటి లిమిటెడ్, నెం. బి 296 కావలి —వాది.

కూనం రుక్మిణమ్మ — ప్రతివాది.

15-10-69 తేది పగలు 11 గంటలకు కూనం రుక్మిణమ్మ తాలూకు యీ క్రింది షెడ్యూలు దాఖలా మిద్దె యిల్లు, స్థలమును కోఆపరేటివ్ సేల్ ఆఫీసరుగారు కావలి కోఆపరేటివ్ హౌస్‌బిల్డింగుసొసైటీ వద్ద బహిరంగముగా వేలము వేయుదురు. కొనదలచినవారు పాటలో పాల్గొనవచ్చును.

—: స్థిరాస్తి వివరము :—

నెల్లూరుజిల్లా కావలి మున్సిపాల్టి బిట్ II లో సర్వే నెం. 1059, వట్టా నెం. 7 స్థాయిలోగల హద్దులు: [తూ] రోడ్డు [ద] పి శానభాను వారిస్థలము: [ప] రైల్వే స్థలము [ఉ] టి ఎస్. అమీర్‌అలీ ఇంటి స్థలము. పైహద్దులలోని 44 అం. స్థలం, అందలి మిద్దెయిల్లు.

—వై. పి. అల్వారుశెట్టి,
ప్రెసిడెంటు.

# గాంధీజీ కాంగ్రెసు, గాంధీలేని కాంగ్రెస్

(3 వ పేజీ తరువాయి)

కొందరు అంటే అనవసర్మగాని, రాజకీయమైన దౌర్జన్యాలు మనదేశంలో ఎందరెంత ప్రయత్నించినా జరుగకపోవడము దౌర్జన్యానికి పట్టుకొమ్మలైన కమ్యూనిస్టులు ప్రజలను ఇతరదేశాలలో వలె (చీనా, రషియా, జెకొస్లొవేకియా, ఇండోచీనా, కొరియా, వియత్‌నామ్) వురేకపరచలేకపోవడము ఇందుకు నిదర్శనాలు.

హైందవమతాన్ని హిందూజాతిని పూరి ఆమూలనుండి వేరుచేసే అంబేద్కరు ప్రయత్నాన్ని ఆమరణ నిరశన దీక్షతో ఓడించి హిందూత్వాన్ని నిలిపిన గాంధీజీని హిందువుల కొరకు పడిచస్తాడని వాగల్పాలు చెప్పుకొనుచు బ్రతుకుతుండే, (మహాసభ అనండి, జనసంఘం అనండి.) సంఘానికి చెందిన ఉన్మత్త కిరాతకుడు చంపడం వైపరీత్యముకాదా?

## జన్మభూమికే పనికి రాకపోయిన మహనీయులు

యుగపురుషులైన గాంధిగారి బోధలు భారతావనిలో నాటుకొనలేదే అని కొందరు హేళన చెయ్యవచ్చు. కాదని చెప్పను కాని యుగపురుషుల విజయాలు, ఓడిపోవడాలు ఇరవైముప్పై సంవత్సరాల అల్పకాలములో తేల్చివేయలేము. మహమ్మదు జీవితకాలంలో వుండిన ఆయన అనుచరులకు, అనంతరము ఆఫ్రికా, ఏషియా ఖండాలలో విస్తరించిన కోట్లకొలది మహమ్మదీయుల సంఖ్యకు ఎక్కడికెక్కడ? బుద్ధుడు పుట్టి పెరిగి, బోధించి సిద్ధిపొందిన భారతంలో ఎందరు బౌద్ధులు నేడు వున్నారు? జీవహింసను వెయినోళ్ల ఖండన ప్రథమ బౌద్ధ మతముకు మనము తినరాని జంతువులనుకూడా పొట్టనబెట్టుకొనుచుండు చీనా, బర్మా, జపాను, ఇండోచీనా, సయాము, సిలోను, లావోను మొదలగు బౌద్ధ దేశాల బౌద్ధులకు ఏమి సామీప్యము? కొన్నాళ్లకు భారతభూమి గాంధి మయము కాదనేందుకు ఎవ్వరు సాహసించగలరు?

సామాన్య ప్రజాబాహుళ్యముయొక్క మనస్తత్వాన్ని గ్రహించగల నాడీజ్ఞత గాంధిగారికుండినట్లు ప్రపంచంలో లెనిన్‌కుతప్ప మరెవ్వరికి లేకయుండెనని నిరాఘాటముగా చెప్పవచ్చు. ఉప్పుసత్యాగ్రహమునుండి, మద్యనిషేధమునుండి, సత్యాగ్రహ సమరయోధులను లక్షలకొలదిగా వుత్థించిన విజయము ఇందుకు తార్కాణం.

## ఎదుర్కొన్న వైపరీత్యములు

మహాత్ముని జీవితంలో అనేక వైరీత్యములను ఆయన ఎదుర్కొనవలసి వచ్చెను. తన పెద్దకొమారుడు మహమ్మదీయమతములోచేరి ఆయనకు మనోవ్యధను కలిగించెను. తన కుమారుడు అతడుకాదంకూడ గాంధిగారు చెప్పవలసి వచ్చెను. నిరాకరణోద్యమంలో తనతో మొదటినుండిచేరి ఆయనవల్ల పేరుప్రఖ్యాతులనుగడించిన అలీ సోదరులు పీరుదాటిన పిమ్మట తెప్పతగులబెట్టినట్లు గురువునే నీచముగ నిందించిరి. మహమ్మదాలీ 'అతిహీనమైన ముసల్మానుకన్న గాంధి గొప్పవాడుకాడని' నిందించినాడు షేక్ శల్లీబ్రిటిషు ఇండియా ప్రభుత్వ ఉద్యోగానికి ఉద్యుక్తుడు దాదిబదవటి దశల్లో బెంగాల్ స్వాతంత్ర్య యోధులు సురేంద్రనాద్ బెనర్జీ, బిపిన్ చంద్రపాలుగార్లు మెదలు వందినట్లు లొంగిపోవుటతో అగర గాంధీని నిందించసాగిరి. గాంధిగారిని జీవితాంతం వరకు అనుసరించి రెండుమూడు సార్లు కాంగ్రెసు అధ్యక్షతను పొందగలిగి కాంగ్రెసులో మేటి నాయకుడై, స్వరాజ్య ప్రభుత్వంలో విద్యామంత్రియైన అబ్దుల్ కలాం చనిపోతూ గాంధిగారిని, నెహ్రూను వదేలును దూషించే వ్రాతలువ్రాసి మరణించెను. ఇక ఆ మహనీయుని మరణానంతరముకూడ ఆయన ఆత్మకు శాంతి కలుగని విధముగ ఆయన శిష్యులు శిష్యురాండ్రు ప్రవర్తించసాగిరి. పార్లమెంటులో విద్యాశాఖమంత్రిగా నుండిన అమృతకౌరు "గాంధిగారు యిప్పుడు సజీవులైయున్న దో మద్యశమైన పద్యపానానికి అనుమతించి ఉండేవారు" సిగ్గులేక ప్రకటించెను. ఆయన కడదాకా కొమారుడు దేవదాసు తన ఢిల్లీ దినపత్రికలో "వృద్ధాప్యపు గాంధిగారిని" గురించి విమర్శించారు.

## మహాత్ముని మరణవేదన

గాడ్సే రివాల్వరు పేల్చి తెపాకెల్లుండో అనగా మహాత్ముడు తనకు శిశ్రూష చేయుచువుండిన మనుమరాలు మనూగాంధితో అన్న మాటలివి:

"ఒకప్పుడు నా పెదవులనుండి ఏమి వచ్చునా అని వేలకొలది ఎదురుచూచుచుండేవారు. నేడు నా మాటలు అరణ్యరోదనమైనవి. అవును ప్రభుత్వంలోవుండే వారు నా స్నేహితులే కావచ్చు. కాని నా మాటలు వారు ఎందుకు వినవలెను" అని శోకించాడు. పేదప్రజలకు తన్నుసరియైన స్వరాజ్యపోరాటమందు ముఖ్యస్థానాన్ని అర్పించిన మద్యాంబేద్కన్ని 2-10-69 తేదిన మహాత్మునికొరకు రాని కన్నీరును కార్చినపిదప ఆంధ్ర ప్రభుత్వము నిషేధించలేకపోవడం మరొక విపరీతము. స్వరాజ్యాన్ని సంపాదించుటకు కోట్లకొలది ప్రజలను ఆకర్షించి సమీకరించుటకు ఉపకరించిన నిషేధము స్వరాజ్యాన్ని నిలువు కోడానికి ఎందుకు పనికిరాకపోయినదో! దేశమంతటా ఈపనే జరిగితే ఒక గాంధి సాధించిన అమోఘమైన విజయాన్ని మరియొక గాంధి బూడిదలో కలిపిందని భావి చరిత్రకారులు వ్రాసి సంతసించకపోరు.

## గాంధిగారి కాంగ్రెసు—గాంధిలేని కాంగ్రెసు

గాంధిగారి కాంగ్రెసుకు గాంధిలేని కాంగ్రెసుకు ఎంతవ్యత్యాసము?— "ఉప్పు కప్పురంబు ఒక్కపోలికనుండు చూడ చూడ రుచులజాడవేరు" అన్న వేమన సూక్తి జ్ఞప్తికి వస్తున్నది. 500 రూపాయలకన్న ఏకాంగ్రెస్ ప్రభుత్వ ఉద్యోగి పుచ్చుకొనకూడదని ఇక రెండుమంటలకు రివాల్వరుగుండుకు బలియగుటాడనంగా మహాత్ముడు దేశానికి వ్రాసిన కడపటి వీలునామా. నేడు మంత్రులజీతాలు 1500 లకు పార్లమెంటు సభ్యుల జీతాలు అంతకు తగ్గకుండేదు ఇక హెచ్చుజీతాలే రు. 3000 మించుతున్నవి. ప్రెసిడెంటు జీతము, ప్రధానమంత్రి జీతము 5 వేలకు పైమాటే. విదేశాలనుండి అప్పులుతెచ్చుకొని భావితరాలను ఆర్థిక రాజకీయ బానిసత్వంలో దించవద్దని మహాత్మునిసలహా. నేడు మనము విదేశాలకు అచ్చుకొనవలసిన అప్పు మొత్తము రు. 6167-07 కోట్ల రూపాయలు, స్వదేశీయులకు అచ్చుకొన్న ఋణాలు 8922.86 కోట్లు.

ఇక 20 సంవత్సరాలవరకు మనము నాదార్షమే అవుతాము ఆడంబర జీవితాల్ని వర్జించవలెనని మహాత్ముని సలహా. ఎన్నడెక్కని రెడ్డి గట్టాన్నెక్కి వెనకముందు అయినట్లు వీధులకువట్టి కార్లు శీతలమంచు కొండ నివాసాలు, పోలీసు బిగ్యాసాలు, వహారాలు; విందులు, యిప్పటినోదాలు. సామాన్యప్రజలతో కలిసిమెలసి తిరుగవలెనని బాపూజీ ఆజ్ఞ. వారికి ఎంత దూరంలోవుంటే అంతపెట్టు అని నేటి మర్యాద. ధనార్జనకున్న అంతరాయాన్ని నిర్మూలించవలెనని గాంధిగారి ఉత్తరువు. నామకార్థపుభూమి సీలింగ పరిమాణముతో ప్రజలను మోసపుచ్చి పుట్టిన పుటబొమ్మెవారిపేర్లతో ఖాగాలు దానాలు విక్రయాలు పుట్టించుకోవచ్చునని నేటి అధికార, అనధికార ఆచరణ.

అస్పృశ్యతను నిర్మూలించవలెనని గాంధిగారి మొదటి కడపటి కోరిక. పదవులు సంధ్యలు చెప్పి నిరుద్యోగులుగా దేశంమీద వదిలిపెట్టితే చాలునని ఇప్పటి ప్రభుత్వాల మనోనిశ్చయము. మత, కుల విచక్షణను ఉద్యోగాలలోను, పరిపాలనా ఫలితములను ప్రజలకందించుటలోను పాటించరాదని మహనీయుని ఆజ్ఞ. అందుకు విరుద్ధమే నేటి సాంప్రదాయము. హరిశ్చంద్రునినాటి సత్యము అసాధ్యమైనప్పటికి ధర్మరాజుకాలపు అశ్వత్థామ హతః కుంజరహః అన్నంతమాత్రమైన కల్లబొల్లి వాగ్దానాలు చేయరాదని, చేసినవాటిం జరపుకోవలెనని బాపూజీ ఆశయము. అట్టి ప్రవర్తన తెలివిమాలినదని అని నేటి రాజ్యతంత్రమునకు విరుద్ధమని యిప్పటి రాజనీతికోవిదుల అభిప్రాయము.

అన్ని తరగతులవారిని సమీకరించిన గాని బ్రిటిషు పాలకులను గెంటింప లేమను కొన్నందువల్ల కాబోలు మహాత్ముడు ధనవంతులు పేదలకుమధ్యవున్న హెస్తిమశకాంతరాన్ని తగ్గించు మార్గములను స్పష్టపరచలేదుగాని ఆటనట "ధనవంతులు తమ ధనానికి ట్రస్టీలుగా మాత్రమే వుండవలె"నని, "అస్పృశిపధ్ధతులు మారకుంటే గత్యంతరము కమ్యూనిజమో లేక మిలిటరీ ప్రభుత్వమో" అని "స్వయముగ ఉపయోగించుకొనని వారికి భూమి ఎందుకని" దేశీయ ఐశ్వర్యము కొలదిమంది చేతుల్లోనే చిక్కుకుండ జనసామాన్యానికి ఫలవంతమొనర్చుటకు అందుబాటులో వుండితీరవలెనని విశద పరిచారు. బహుశకొంతకాలము బ్రతికియుంటే రాజకీయ స్వాతంత్ర్యము లభ్యపడిన పిదప ఆర్థిక స్వతంత్ర్యానికికూడా అహర్నిశలుపాటుపడియుండేవారు కాబోలు.

## వల్లభబాయిలేని గాంధి


భారతీయాన్ని మావవలసిన సన్నివేశములన్నీ వల్లభభాయి నెత్తినవేసుకొనుటవల్లనే గాంధిగారి సాయాన్యానికి అవకాశమేర్పడినదనే అభిప్రాయము చాలవరకు సత్యదూరముకాదు. ఏమైనప్పటికీ రక్షణా సచివము పటేలుకే మహాత్ముని ఓప్పు బహుశ పరీక్షకు నిలిచియుండేదికాదేమో! అందుకనే తన అత్మీయులైన న్యాయముగానే బొంబాయి రాష్ట్రపోలీసు పున్నతోద్యోగి నగర్వాలాసూచిన దీకటి వ్యాపారపు క్రిమినల్ కేసును ఉపసంహరించుకొనటకు ఆ ఉద్యోగి నిరాకరించి ముఖ్యమంత్రి ఖేర్ సలహాపై మహాత్ముని రాయబారిచ్చి వేడికోనినపుడు గాంధిగారు మరణించుటకు మూడురోజులకు పూర్వము పద్యోగిం మెచ్చుకొని నేరారోపణను విచారణకు తేవలసిందే అని అభిప్రాయపడగా, లోకత్రొక్కిన శ్యామసేన భారత ఉపప్రధాని పటేలు ఆయానపడి "అకసై బాపూకు నాతో పనిలేకవున్నది ఇక్కడ నేను ఎందుకు వుండవలెను"? అని అక్కసువడుడు పాటా హాటిగా దిమానములో బొంబాయి చేరుకొని కేసు చేతలేసును తొలిగించుకొని, మహాత్ముని మరణవార్త విన్నపిమ్మటనే ఢిల్లీని చేరుకున్నారు.

1918 నుండి స్వారాజ్య దంపుకొని, కషాయి కాశ్మీరముతో మహాత్ముని కోర్కెలను చెప్పకముందే నెరవేర్చుడు పెద్ద పేరును తానే భరించుడు తమ్ము నమ్ముకొన్న ఇతరుల కందరికన్న ఎన్నిమోరెట్లు హెచ్చు సామర్థ్యముకల పటేలును త్రోసిపుచ్చి నెహ్రూను తన వారసునుగా గాంధిగారు ఎన్నుకొనుట పటేలు స్వాతంత్ర్యాలకే ఎసరుపెట్టినది.

భారతప్రధాని ఉద్యోగము ఎవరి పిత్రార్జితము కానప్పుడు మహాత్ముడు ప్రజారాజ్య సూత్రములను అనుసరించి పార్లమెంటులో, లేక కాంగ్రెసుపార్టీకో వదలియుండవలసినది. అట్లుచేసియుండినట్లయితే కమ్యూనిజము పున్నకాలమదాటి నడిచీధులకు, కాననసీమలకు, పొలాలలకు ప్రాకివుండేదికాదు, అరాజకము విలయతాండవముచేయుడు నేటివరె చిందులు త్రొక్కియుండేదికాదు. భారతభూమి అప్పులపాలై యుండేదికాదు. కాశ్మీరు సమస్య, చీనాయుద్ధము రావణాసురుని కాష్ఠమువలె రగులుతుండేదికాదు.

మొగలాయి చక్రవర్తుల అంతస్తులో మనవలసిన యీ వారసును స్థిరపరచుకొనుటలో తన అనంతరము నాయకత్వానికి పటేలు-నెహ్రూ మధ్య జరుగవలసిన పోటీని తన జీవితకాలములోనే తృంచివేయుడమే ముఖ్యోద్దేశ్యము. పైగా నెహ్రూ తనవలెనే ప్రజానురంజకుడు. పటేలు అట్లుగాక వేలకొలది కిస్మతను తానుచేసి గాంధిగారు చేసినవానిని అమలుజరిపి ఉక్కుమనిషి అన్న బిరుదును పొందినవాడు. అట్టివారు చర్చిలువలె పోరాటాలకు అందోళనదశకు పనికివస్తారేకాని పరిపాలనకు పనికిరారేమో! పాపము పటేలు జూదములో ధర్మరాజు తన్ను ఒడ్డి బానిసత్వానికి అమ్ముకొన్న ద్రౌపదివలె, హరిశ్చంద్రుడు తనభార్యకు విక్రయించిన చంద్రమతివలె, పెదవులు కదల్చకుండ మిన్నకుండినాడు. పాకిస్తానుకు ఇండియాకు మధ్య వివాదాన్ని "హైలిసైలు" తీర్మానానికి (వల్లకాటి ఓట్లకు పెట్టి తీర్మానించుట) తానునమ్మతించినట్లు ప్రధాని హోదాలో మహాత్ముని సంధాలో నెహ్రూ చూపిన ఔదార్యమునకుగదా ఇండియా ఇంతవరకు 300 కోట్ల రూపాయలను, ఆక్కడపైగా జనాన్ని నాశనము చేసుకున్నది. కాష్ ఇండ్‌లో తాను గెల్చుకొన్న తన భూమినే కమ్యూనిస్టుల మోసపు స్తోత్రాలకు చేసి

తరువాయి 9 వ పేజీలో



# మహాత్మునితో ఒక సంభాషణ

### శ్రీ ముల్కరాజ్ ఆనంద్

'అన్‌టచబుల్' ('అస్పృశ్యుడు') అనే నా నవలను, గాంధీ మహాత్ముని సూచనల ననుసరించి తిరగ వ్రాయాలన్న ముఖ్యోద్దేశంతో, నేను 1929 వ సంవత్సరంలో లండన్ నుంచి వచ్చాను. అంటరానితనం గురించి ఆయన, 'యంగ్ ఇండియా' పత్రికలో వ్రాసిన వ్యాసాలు కొన్ని లోగడ చదివాను. నేను బొంబాయి చేరుకున్న మరునాడు అహమ్మదాబాదులో గాంధీజీని కలుసుకునే ఏర్పాటు జరిగింది. ఆ రోజున మహాత్మునికీ నాకూ మధ్య నడిచిన సంభాషణ ఇలావుంది:

గాంధీజీ: 'వేళ' ను పాటించమనేమంచి అలవాటును మీరు లండన్‌లో నేర్చుకున్నారు. కిందటి నాడే ఆలస్యమయింది; నూలు వడుకుతూ ఉండిపోయాను.

నేను: ఇదివరకే మీకు వ్రాశాను, మీతో చెప్పానుకూడా; ఒకానొక అస్పృశ్యుడిని గురించి నవల ఒకటి వ్రాశాను.

గాంధీజీ: అస్పృశ్యులను ఇక్కడ మేము హరిజనులు అని వ్యవహరిస్తాము.

నేను: వ్రాసినతర్వాత నాకే అనిపించింది; ఉత్తర భారతదేశంలో సంఘ బహిష్కృతుల జీవితానికి సంబంధించిన యదార్థానుభవాలు ఆధారంగా రచించినదే అయినా, నా నవలలో కరుణరసవృష్టి లోపించింది.

గాంధీజీ: "సంఘ బహిష్కృతులా?" చెప్పానుగదా, "హరిజనులు" అన్న పదాన్ని వుపయోగించడం మా అభిమతం.

నేను: "హరిజనుడు" అంటే ఈశ్వరుని పుత్రులని అర్థంకదా? క్షమించండి. సమాజం, వారికి ఆ హోదా ఇవ్వగలదని తోచదు. పైగా, నాకు భగవంతునియందు నమ్మకంకూడా లేదు.

గాంధీజీ: అయితే మీరు హిందువేకాదు.

నేను: అదికాదు– వర్ణవ్యవస్థను సహించే మతంతో నాకు ప్రమేయంలేదు. క్రైస్తవ మతంలో ఈ కులం వ్యత్యాసం లేదుకనుక, కిందటికి, ఆ మతంలో చేరదామని అనుకుంటూ వున్నాను కొంతకాలంగా. కారణాంతరాలవల్ల, ఒకటే చిక్కు. ఆ మతంలోకూడా, భగవంతునియందు నమ్మకంవుండాలంటారు.

గాంధీజీ: అయితే, నాస్తికులుగా వుండటమే మీ అభిమతమన్నమాట.

నేను: అవును. నేను సామ్యవాదిని.

గాంధీజీ: హిందూమతం వర్ణవ్యవస్థను సహిస్తుందని అంటే నేను ఒప్పుకోను. సనాతన హిందువులు కొందరు, తక్కువ కులాలవారిపట్ల వివక్ష చూపవచ్చు. కాని సద్బ్రాహ్మణులు అలాచేయరు.

నేను: హిందూమతం గురించి మీరు మరీ వుదారబుద్ధి చూపుతున్నారని ఒక వెయ్యి సంవత్సరాలకుపైగా హిందూమతానికి వర్ణవ్యవస్థే ప్రాతిపదిక అన్న యదార్థాన్ని విస్మరిస్తున్నారని అనుకుంటాను.

గాంధీజీ: హిందూమతానికి వర్ణవ్యవస్థే ప్రాతిపదిక అని భావించేపక్షంలో, నేను ఆ మతంలో వుండనే వుండను.

నేను: పోనివ్వండి, నా వుద్దేశంమాత్రం అదే. అందుకే నిరసన సూచకంగానే, నేను ఈ నవల వ్రాశాను.

గాంధీజీ: ఈ వ్యవహారం గురించి వ్రాయటం అవసరమే అయితే, కులవ్యవస్థను ప్రత్యక్షంగా వ్యతిరేకిస్తూ ఎందుకు వ్రాయకూడదు? అలా చేయటం, అనుకున్నదేదో యదార్థరూపేణా వర్ణించినట్లు కాగలదు. నిర్మొగమాటంగావున్న విషయాన్ని చెప్పటంద్వారా ప్రజలను సంస్కరించవచ్చుకూడాను.

నేను: నా ఉద్దేశం నవల వ్రాయాలనే కాని, ప్రచారసాహిత్యాన్ని సృష్టించాలని కాదు. నవలలో ఏదో ఒక సమస్యను పేర్కొంటారేకాని, దానిని పరిష్కరించరు. ఆ పనిని సంస్కర్తలకు విడిచి పెడతారు. ప్రజలను సంస్కరించాలని నాకూ వున్నప్పటికీ, ప్రశ్న వేయటమే తప్ప దానికి సమాధానం చెప్పటం నా అభిమతంకాదు.

గాంధీజీ: ఇంగ్లీషులో మీ గ్రంథాన్ని ప్రజలు చదివే అవకాశం కనబడదు- కనుక, మీ స్వంత గొప్పకోసమే మీరు ఈ నవల వ్రాయాలని అనుకోవచ్చు.

నేను: బహుశ మీరు చెప్పినదే నిజం కావచ్చు ఎందుచేతనంటే ఐరోపాలో, కళాస్రష్ట అయినవాడు, ఘనాపాటీగా తయారవాలన్న కోరిక కనబడుతుంది. కాని నేనుమాత్రం, నా అహంకారాన్ని అణుచుకుని, అస్పృశ్యులను పీడించటం గురించి మీద్వారా తెలుసుకోవాలని వచ్చాను. అసలు సంగతి, హిందుస్తానీ భాషలు మాట్లాడినా పాత్రల మనోభావాలనూ, ఊహలనూ ఇంగ్లీషులోకి అనువదించేందుకు ప్రయత్నిస్తాను. సంగతి భాషలో, నవల అచ్చువేసే ప్రచురణ కర్త ఎవడూలేడు. అందుకే ఇంగ్లీషులో వ్రాయవలసివచ్చింది.

గాంధీజీ: నిజమే, కాలయాపన జరిగేందుకు వీలులేదు. ఎవరైనా, తనకు తోచినదేదో, అనువైనభాషలో చెప్పటం ఎంతైనా అవసరం. కనుక, మీరు మీ గ్రంథాన్ని ఇంగ్లీషులో రచించకపోవడానికి కారణం ఏదీ కనబడదు.

నేను: కాకపోతేఒకటే- భారతదేశానికి సంబంధించిన చెడు విషయాలను బయటి ప్రపంచానికి చాటటం తప్పని చాలామంది భారతీయులు భావిస్తారు.

గాంధీజీ: అందువల్ల ఎవరికి నొప్పికలిగినాసరే–నిజమేదో చెప్పవలసిందే బాధ కల్గించినా అది నిజం కాకపోదుకదా.

నేను: తమదేశంలోని అవినీతి, అన్యాయాలను వెల్లడించినవ్యక్తులు గోగోల్, దాస్తావస్కీ, టాల్‌స్టాయ్‌లతో రష్యన్లు కూడా ఇలాగేఅన్నారు.

గాంధీజీ: టాల్‌స్టాయ్ రచనలు చదివారా?

నేను: ఆయన రచనలు దాదాపు అన్నీ జీవిత-టాల్‌స్టాయ్ సతీమణి, భర్తను గురించి అన్నవాటితోసహా-చదివాను.

గాంధీజీ: ఆయనపట్ల ఆమెకు ఆసక్తి దయ, సానుభూతి లేవనిపిస్తోంది విన్నాను.

నేను: ఆశ్రమంలో ఉండేందుకు నన్ను అనుమతిస్తారా?

గాంధీజీ: అలాగే, ఉండవచ్చు.... మిమ్మలను మరీ కష్టపెట్టంకూడాను. సరే, ఇక నాకు ప్రార్థనకు వేళఅయింది.

——

## నెల్లూరు స్టేషనుకు రైళ్ల రాకపోకలు

1–10–69 తేది నుండి

| బండిపేరు | ఉత్తరం | రాక | పోక | దక్షిణం | రాక | పోక |
|---|---|---|---|---|---|---|
| 1. మద్రాసు-హౌరా మెయిల్ | రా. | 11-36 | 11-41 | రా. | 1-13 | 1-15 |
| 2. మద్రాసు-కాకినాడ సర్కార్ ఎక్స్‌ప్రెస్ | రా. | 1-21 | 1-26 | రా. | 2-10 | 2-15 |
| 3 తిరుపతి-కాకినాడ ప్యాసింజరు | రా. | 3-11 | 3-21 | రా. | 12-35 | 12-45 |
| 4. మద్రాసు-విజయవాడ పార్శిలు ప్యాసింజరు | ఉ. | 6-35 | 6-45 | రా. | 9-05 | 9-20 |
| 5 మద్రాసు-హౌరా ఎయిర్ కండిషన్డు ఎక్స్‌ప్రెస్ | ఉ. | 10-21 | 10-23 | సా. | 4-48 | 4-50 |
| 6. మద్రాసు-హౌరా జనతా ఎక్స్‌ప్రెస్ | మ. | 12-15 | 12-30 | మ. | 2-23 | 2-25 |
| 7. మద్రాసు-హౌరా ఎక్స్‌ప్రెస్ | సా. | 3-05 | 3-20 | ఉ. | 7-03 | 7-05 |
| 8. రేణిగుంట-విజయవాడ పాసింజరు | సా. | 4-00 | 4-10 | సా. | 6-45 | 6-55 |
| 9. మద్రాసు-ఢిల్లీ లింకు ఎక్స్‌ప్రెస్ | సా. | 2-03 | 2-11 | సా | 3-08 | 3-10 |
| 10. మద్రాసుహైదరాబాదు ఎక్స్‌ప్రెస్ | సా. | 4-20 | 4-25 | ఉ. | 7-58 | 8-00 |
| 11. మద్రాసు-ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ | సా. | 6-55 | 7-10 | ఉ | 11-48 | 11-50 |
| 12. గూడూరు-విక్రమసింహపురి ప్యాసింజరు | సా. | 6-05 | 6-15 | ఉ. | 9-10 | 9-20 |
| 13. మద్రాస్-విజయవాడ ప్యాసింజరు | రా. | 10-36 | 10-44 | రా. | 4-25 | 4-35 |
| 14. మద్రాసు-ఢిల్లీ(జి.టి.) ఎయిర్ కండిషన్డుఎక్స్‌ప్రెస్ | రా. | 7-38 | 7-43 | ఉ | 10-08 | 10-10 |

మద్రాసు–హౌరా ఏర్‌కండిషన్డు ఎక్స్‌ప్రెస్ మంగళవారం మద్రాసు పోతుంది; శనివారము మద్రాసునుండి వస్తుంది. అంతే ప్రతిదినం లేదు.

## గుంటూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 288/66. E. P. 619/67.

ఉప్పలపల్లి నాగమ్మ —డిక్రీహోల్డరు.

ఇంటా నూరారెడ్డివగైరా — జె. డెటర్సు

ఈ నెంబరుపై 1-వ జె. డి. గా॥ స్థిరాస్తిని 3-11-69 తేది వేలం వేయుదురు.

షెడ్యూలు:- గుంటూరు జి॥ గుంటూరు తా॥ మల్లాయపాలెం గ్రామం గా॥ 1-వ ప్రతివాదికి హక్కు భుక్తములు కలిగి డిక్రీ క్రింద జప్తిఅయి వేలము కావలసిన స్థిరాస్తి వివరం:- (1) డి. నె 281 రు, య 13-96 ట్లు మింజుమలె య 2-40 ట్లు శేరీమెరక భూమికి హద్దులు:- [తూ] ఇంటా కోటిరెడ్డి [ద] వట్లూరి వెంకాయమ్మ [ప] సర్కారు డొంక [ఉ] వేములూరి రంగారెడ్డి. ఈ హద్దులమధ్య య 2-40 ట్లు శేరీమెరక భూమి. అమీనా కిమ్మతు రు. 7000/- లు డిక్రీహోల్డరు కిమ్మతు రు. 2000/- లు.

—బి. వి. సుబ్బయ్య - అడ్వకేటు.

## బహిరంగ వేలం

* * *

తేది వరతూరుచేరి అండ్ బ్రదర్సు, కుదువ వ్యాపారము - 8/96, బజారువీధి, గూడూరువారి తాకట్ట కుదువవుంచి 31-12-65 తేదివరకు కుదువవిడిపించని నగలు 12-10-69 తేదిన గూడూరు రాజవీధిలో పాతపోస్టాఫీసు భవనము వద్ద పగలు 1 గంట నుండి వేలము జరుగును.

కేటలాగులో ప్రకటించిన ప్రకారము 6-10-69 తేది వేలంజరుపుటకు కాలవ్యవధి చాలనందున సదరు వేలము 12-10-69 తేదినాటికి పొడిగించబడినది.

యం. బాషామొహిద్దీన్, మశీదువీధి, గూడూరు T. No. E 7019 ప్రకారము రు. 40/- లకు కుదువవుంచిన వస్తు.

చిల్లకూరు పోలయ్య కుమారుడు రమణయ్య, చిల్లకూరుపోస్టు, గూడూరు తా॥ నా E 8645 ది ప్రకారము రు. 10/- లకు కుదువవుంచిన నగలున్నూ, పై అసాములకు నోటీసులు జారీకావలెనని ఈ ప్రకటన మూలముగా తెలుపడమైనది. సదరు అయిటములు 2 న్ను, ఇతర వస్తువులున్నూ 12-10-69 తేది పగలు 1 గం॥ నుండి వెండి, బంగారు, రాళ్ళు పొదిగిన నగలు బహిరంగముగా వేలంవేయబడును.

కె. వి. రామకృష్ణారావు,
అథరైజ్డ్ ఆక్షనర్,
11/151, సంతపేట–నెల్లూరు

Grams : NELCOSPIN Phone : 588

**The Nellore Co-operative Spinning Mills Ltd.,**

Opp. Industrial Estate,

**NELLORE-3. (A. P.)**

## CHIT TENDER NOTICE

Dated 27—9—69.

(1) Separate Sealed tenders in the prescribed form are invited from the registered contractors of P. W. D. (Roads and Buildings Branch) for each of the following works, by the Managing Director, The Nellore Co-Operative Spinning Mills Limited, at his office, Opp. Industrial Estate, Nellore-3, Up to 3-30 P. M. on 15-10-69. Tenders will be opened by the undersigned on the same day at 4-00 P. M. Tenderers or their accredited representatives will be permitted to attend.

(1) Contract form: Piece work Agreement: K. 2.
(2) Last date for receipt of applications for the tender schedules along with the cost of tender documents. } 13—10—69
(3) Date of selling tender documents 10—10—69 to 14—10—69.

NOTE:- The tenderers shall enclose to their applications, sufficient proof of having registered their names in P. W. D. (R & B Branch.)

(2) LIST OF WORKS:

| S. No. | Name of work | Amount of Earnest money Deposit 2½% | Cost of tender documents including sales-tax per set | Period of contract for completion |
|---|---|---|---|---|
| (1) | Constructing R. C. C. Over Head Tank 20,000 Gallons capacity for the Co-operative Spinning Mills at Nellore | Rs. 625 | Rs. nP. 15—45 | 4 months |
| (2) | Construction of an Open Well 21' dia for the Co-operative Spinning Mills at Nellore. | 340 | 10—30 | 3 months |
| (3) | Constructing Underground Ducts and Electrical Cable Ducts in all Halls of the Co-operative Spinning Mills at Nellore. | 1,500 | 15—45 | 3 months |
| (4) | Construction of Rain Water Drains in the Co-operative Spinning Mills at buildings at Nellore. | 475 | 10—30 | 3 months |
| (5) | Constructing a Pumphouse at the Co-operative Spinning Mills Site, Nellore | 75 | 10—30 | 2 months |

Tender Documents will not be sent by post.

(3) Tender documents with plans and specifications can be had from the Office of the undersigned on any working day as mentioned above.

(4) Separate tenders for each work will be received. Every tender shall be accompanied with a challan towards earnest money deposit, remitted into the State Bank of India, Nellore, into the current Account of the "NELLORE CO-OPERATIVE SPINNING MILLS LTD., NELLORE"

(5) The Managing Director reserves the power for the issue of one or more tender schedules to each of the tendering tenderers and for rejecting any or all tenders without assigning any reasons.

—M. V. RAMANARAO, Managing Director.
The Nellore Co-op Spinning Mills Ltd., Nellore.

# నెల్లూర్లో గాంధీజీ

(మొదటిపేజీ తరువాయి)

క్షేందుకు అక్కడ చాప అయినా లేనందువల్ల మాతఅయిన భూదేవతే మనలను సుఖాసీనులను చేస్తుందంటూ గాంధిగారు తాను నేలపై కూర్చుని వాళ్లను కూడా కూర్చోమని సైగచేశారు.

"అప్పుడు జరిగిన సంభాషణలో ఉద్యమం గూర్చి ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ ప్రయత్నాలనుగూర్చి మనవారు ఆయనతో ముచ్చటించారు. ఆ వ్యాఖ్యపైన ఆంధ్రులకు పాతదైన పౌర్వశేని తనమే యీ వుద్యమానికి కారణమని చెన్నపురిలో కొందరు తనతో చెప్పినట్లూ, అసలు కథ స్వరూపమేమిటో తెలుసుకో కోరారు. అంతట ఆ మహోద్యమ కారణాలను మనవారివలన సాంతంగా విన్నతర్వాత గాంధిగారు సంతసించారు. ఇట్లా ఆంధ్రులతోడి ప్రథమ సమావేశం ముగిసింది.

"నెల్లూరుసభలో కేవలం ప్రేక్షకులుగా వుండినారేగానీ అందులో ఆయన ఏవిధం గానూ పాల్గొనలేదు. మహాత్ముని నిరాడంబరత్వము, సామ్యభావం, శాంతశీలము వారిని దర్శించబోయిన ఆంధ్ర సోదరుల హృదయాలను ఆకర్షించాయి."

ఇది ఆ పుస్తకంలో గాంధిగారి నెల్లూరు మొదటిరాకను గూర్చి ఎదురయ్యే వాక్యాలు.

గాంధిగారు–తనను చూడవచ్చిన స్థానిక మిత్రులను కూర్చోమనేందుకు కనీసం చాపైనాలేని ఆ నెల్లూరు బసయేదో అంతు దిక్కడంలేదు. అయితే కొందరు స్థానికుల వ్రాతలనుబట్టి అప్పుడు గాంధిగారు నెల్లూరురాక సందర్భంగా అప్పటి జిల్లా కలెక్టరు దివాన్‌బహదూర్ ఆర్. రామచంద్రరావుగారింట దిగినట్లుగా తెలుస్తున్నది.

గాంధీగారి మరణ సందర్భంగా 1948 ఫిబ్రవరి 6 తేది జమీన్‌రైతు ప్రత్యేక సంచికలో కీ. శే. కొమాండూరు పార్థసారథయ్యంగార్ వ్యాఖ్యానంలో "1915 లో గాంధీ నెల్లూరొచ్చినప్పుడు– ఆనాటి కలెక్టరు దివాన్‌బహదూర్ ఆర్. రామచంద్రరావుగారు గాంధీజీని తన అతిధిగా వుంచుకొన్నందుకు నాటి ప్రభుత్వం వారిని సంజాయిషీకూడా అడిగిందంటారు"– అనే వాక్యం గమనార్హం.

ఇటీవల టి. వ. వారు ప్రచురించిన సర్వస్వ గ్రంథంలో శ్రీ ఓరుగంటి వెంకట సుబ్బయ్యగారు వ్రాసిన "జిల్లాలో స్వాతంత్ర్యోద్యమం" అనే వ్యాసంలో యిట్లా అన్నారు: "1915 లో గాంధీగారు నెల్లూరు వచ్చినపుడు కలెక్టరు రామచంద్రరావుగారు తమయింట వుంచుకొని ఆతిథ్యమొసగారు. అందుమీదట బ్రిటిష్ ప్రభుత్వం ఆయన్ను సంజాయిషీకోరగా– గాంధీ నాయింటనే వుంటే వారి చర్యలనూ, వారి దగ్గరికొచ్చిపోయ్యేవారి చర్యలనూ చక్కగా గమనించేందుకు అట్లాచేశాను– అంటూ సమాధానం చెప్పారు."

ఈ కలెక్టరు రామచంద్రరావుగార్ని గూర్చి చాలకథలున్నాయి–అవన్నీ వేరే సంగతులనుకోండి. అయితే ఇక్కడొక సందేహ మొస్తున్నది. కలెక్టరుగారింట బసచేస్తే చూడేందుకొచ్చిన ఆంధ్ర మిత్రుల్ని కూర్చోమనేందుకు అక్కడ చాపైనా లేకపోయిందనడం, భూమాతపైన్నే కూర్చోండామంటూ అంతా నేలపైననే కూర్చున్నారనే వ్రాతకు అర్థమేమిటో దురూహ్యంగా వుంది. ఏమైనా ఈవిషయంపై యింకా పరిశోధన చేయవల్సివుంది. గాంధిగారు తన బంగళాలో దిగినందుకు కలెక్టరు రామచంద్రరావుగార్ని అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఏమి సంజాయిషీ అడిగిందీ, ఆయన ఏమిసమాధానమిచ్చిందీ చరిత్రకారులు వెలికితీయవల్సివుంది.

సరే ఎక్కడోవో బొట బసచేశారను కొందాం. ఈ కాన్ఫరెన్సుకు గాంధిగారు తన సతీమణి కస్తూరిబాతో కూడా వచ్చినట్లు అర్థమవుతున్నది, ఆనాటి సమావేశ తీర్మానాల గ్రంథం చూస్తే.

అప్పటి కాన్ఫరెన్సు యేర్పాట్లుపరికిద్దాం.

ఈ మూడురోజుల మహాసభలు నెల్లూర్లో అప్పుడే కొత్తగా స్వర్గీయ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు కట్టించిన టౌన్‌హాల్లోనే జరిగాయి. ఈ టౌన్‌హాల్‌కు ప్రవేశోత్సవం జరిగింది 1915 ఏప్రెల్ 9 తేది. అంటే టౌన్‌హాల్లోజరిగిన మొట్టమొదటి పెద్దసభ యిదే అయివుంటుందనుకోవచ్చు.

"ఈ కాన్ఫరెన్సులో వాలంటీరు దళనాయకుడుగా కీ. శే. నుంకు కృష్ణస్వామి శ్రేష్ఠిగారు చేసివుండిన అద్భుతమైనసేవలు చిరస్మరణీయం. వీరే టవున్‌హాలు పాంకవన్న ప్రథమ కార్యదర్శి. టౌన్‌హాలులో వుండిన తోట అనాడు వారు ఏర్పాటు చేసిందే .ఆయన తర్వాత మరెవరుగానీ యిప్పటిదాకా టౌన్‌హాలులో యే అభివృద్ధి చేసివుండలేదు..." అనే వాక్యాలు పార్థసారథయ్యంగార్‌గారి 'కాంగ్రెస్ సేవ' గ్రంథంలో కనబడ్తాయి.

ఇప్పుడు టౌన్‌హాల్‌లో ఆలోటాలేదు, అప్పటి సుందరరూపమూలేదు. అది వేరే సంగతనుకోండి. ఈ కాన్ఫరెన్సులో పాల్గొనేందుకు నెల్లూరుకు చాలామంది హేమాహేమీలేవచ్చారు. బి.ఎస్.శ్రీనివాస శాస్త్రి, ఎస్. శ్రీనివాసఅయ్యంగార్, జి.ఎ. నటేశన్, అనిబిసెంట్, ఎన్.సత్యమూర్తి, ఎమ్. సుబ్బరావుపంతులు, కె.ఆర్. సుబ్రహ్మణ్యశాస్త్రి, ఎ. పి. పాత్రో– ఇట్లా ఎందరో ప్రముఖులువచ్చారు నెల్లూరుకు.

అవిభక్త మద్రాసురాష్ట్రం నలుమూలల నుండీ, వివిధ జిల్లాలనుండి ప్రముఖులెందరో డెలిగేట్లుగా హాజరయ్యారు. ఈ మహాసభలకు డెలిగేట్లుగా వచ్చినవారి సంఖ్య 214. వీరుగాక స్థానిక ప్రముఖులతో కూడిన ఆహ్వానసంఘ సభ్యులెందరో మరో 160 మంది దాకా వున్నారు.

ప్రఖ్యాత స్థానిక ప్రముఖులు కీ. శే. ఎ.ఎస్. కృష్ణరావుపంతులు (ఆమంచర్ల సుబ్బకృష్ణరావు పంతులు) గారు ఆహ్వాన సంఘాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ మహాసభలకు అధ్యక్షులుగా బి. ఎన్. శర్మ (బయ్యా నరసింహేశ్వరశర్మగారు) వ్యవహరించారు.

ఇకపోతే ఈ మహాసభలకుగాను మొత్తం ఎంత ఖర్చయిందో కానీ మొత్తం చిరాలు 730 రూపాయలు పమాలైనట్లున్నది. అప్పుడు 730 రూపాయలంటే ఇప్పుడు 7 వేల రూపాయలుగా అనుకోవచ్చునేమో.

ఇంతకూ ఈ నెల్లూరు మహాసభలకు వచ్చిన గాంధీగారు కేవలం ప్రేక్షకులుగానే వుండిపోయారా? లేక నాలుగు ముక్కలేమైనా మాట్లాడారా? అనే విషయం పరిశీలించవల్సివుంది.

ఈ మహాసభలలో చాలాచాలా విషయాలనగూర్చి చర్చించారు, ఎనెన్నో తీర్మానాలు చేయడంకూడా జరిగింది.

గాంధిగారు అప్పటికి దక్షిణాఫ్రికాలో భారతీయుల స్థితిగతులను వుద్ధరించేందుకై పడినపాట్లు, అక్కడ వారికి కల్గినకష్టాలు వారు ప్రదర్శించిన పట్టుదల, దీక్షాదక్షత, అహింసాత్మకధోరణి– ఇవన్నీ యువకుడైన గాంధిగూర్చి దేశంలో బాగా ప్రాకివుండినయ్. ఈ మహాసభలో వారేమి మాట్లాడతారా– అనే కుతూహలం సభికుల్లో బాగావుండింది.

కార్యక్రమ ప్రారంభదశలోనే– దక్షిణాఫ్రికాలో తాముచేసిన అమోఘమైన సేవలకు గాంధి దంపతులను కీర్తిస్తూ, ప్రశంసిస్తూ, అభినందిస్తూ ఏకతీర్మానం ప్రవేశపెడ్తూ జి. ఎ. నటేశన్ వుత్తేజకరంగా ప్రసంగించారు. అనిబిసెంటమ్మగారు దీన్ని బలపరుస్తూ మాట్లాడారుకూడా. అభినందన తీర్మానం ఆమోదించబడిన తర్వాత గాంధిగారు చాలా క్లుప్తంగా కృతజ్ఞత వెలిబుస్తూ మాట్లాడారు.

గాంధిగారులేచి సభనుద్దేశించిమాట్లాడిన మొదటివాక్యం: I do not propose to inflict a speech upon you. (మీ మీద నా వుపన్యాసాన్నేమీ రుద్దబోవడం లేదు.)

సభా ప్రారంభంలో అధ్యక్షులు బి. ఎన్. శర్మగారు తన 40 పేజీల అధ్యక్షోపన్యాసం చదువుతుంటే బనుగు వుట్టిందేమో అదీగాక; అంతకుముందే ఆహ్వాన సంఘాధ్యక్షుడు ఎ. ఎస్. కృష్ణరావు పంతులు 20 పేజీల స్వాగతోపన్యాసం చదివారు.

గాంధిగారు మాట్లాడుతూ ఇంతపెద్ద సుదీర్ఘోపన్యాసాలు చదివేదానికన్నా సభలో ముందుగా కరపత్రాలుగా పంచిపెట్టివుంటే ఎంతో బాగుండేదన్నారు (సభలో హియర్, హియర్ అనేధ్వనులు వినబడ్డాయి.)

అంతేకాదు మరోమాటకూడా అన్నారు. సభాధ్యక్షుల ప్రసంగంలోనూ, ఆహ్వాన సంఘాధ్యక్షుల స్వాగతోపన్యాసంలోనూ రెండింటిలోనూ కొన్ని అంశాలు ద్విరుక్తంగా వచ్చినట్లుంది. గాంధీగారు యీ విషయాన్నికూడా ప్రస్తావిస్తూ యీ యిద్దరూ ముందుగా తమతమ ప్రసంగాలను పరస్పరం చూసుకునివుంటే (సభలో నవ్వులు) యీ ద్విరుక్తదోషం లేపించిన, వక్తలకు బిసుగుకల్పేవుండే దని తద్వారా ఎంతోకాలం, డబ్బు, శ్రమ కూడ వృధాగాకుండావుండేదని అన్నారు.

ఈ అభినందన తీర్మానానికి కృతజ్ఞతగా తప్ప గాంధీగారు ఇంకేమీ మాట్లాడినట్లులేదు.

సభలు ముగిశాయి. ఆరోతేది రాత్రికల్లా ఎవరిదారినవారు వెళ్ళిపోయారు.

ఇక్కడొకమాట. ఈ మూడురోజులూ నెల్లూరులో ఇంతమంది ప్రముఖవ్యక్తులు బసచేస్తే స్థానిక వి. ఆర్. హైస్కూలు వంటివారుపిల్చి సభలు గిభలు ఏర్పాటు చేయలేదా? లేక మరింకే సంస్థలవారైనా పిల్చి సభలు ఏర్పాటు చేయలేదా?– అనే ప్రశ్న వుదయించకపోదు.

ఇప్పుడంటే స్థానిక కళాశాలలవారికిటౌనుకు ఏ మహానుభావుడొచ్చినా పిల్చుకెళ్ళి వొక చిన్నసభ ఏర్పాటు చేద్దామనే జ్ఞానం లేకుండాపోయింది కానీ, ఆ రోజుల్లో అట్లా జరిగేదికాదనే అర్థమవుతుంది.

అప్పటి వి. ఆర్. హైస్కూలు హెడ్మాస్టరు కీ. శే. ఎ. సంతాన రామయ్యంగార్ గారు యీ మహాసభలో వొక డెలిగేటు స్థాయిలో పాల్గొన్నారు గనుక గాంధీగార్ని పిల్చుకెళ్లి తన హైస్కూలు విద్యార్థులతో వొక చిన్న సభ ఏర్పాటుచేశారు. ఆ విద్యార్థుల సభలో గాంధీగారు వుత్తేజకరంగా మాట్లాడినట్లే వున్నారు.

(ఆ విషయాలన్నీ వరంవరగా మరవారంనుండి చర్చించుకొందాం).

—— -బం గో రె

# ఈవారం విశేషాలు

(2 వ పేజీ తరువాయి)

దాలన్నట్లు భారతప్రభుత్వం ఫకృద్దీన్ అలీ అహ్మద్ నాయకత్వాన వొక ప్రతినిధివర్గాన్ని పంపింది. వీళ్లు గబుక్కున బయలుదేరి రబాత్‌కు వెళ్ళారు. భారత్ ముస్లిం దేశం కాదుగనుక అది పాల్గొనేందుకు వీల్లేదంటూ పాకిస్తాన్ బెదిరించినట్లుంది. ఆ మహాసభవారు పాకిస్తాన్ను వదులుకునేందుకు ఇష్టంలేక ఇండియాకు పంపిన ఆహ్వానాన్ని వుపసంహరించుకున్నారు. మన ప్రతినిధివర్గంవారికి కడకు అసభా భవనం ప్రవేశమైనా లభించలేదు మనవాళ్లు నోట్లో వేలేసుకుని కూర్చున్నారు. ఇకపై అరు దేశాల ప్రతినిధివర్గాలు హాజరైన ఆ మహాసభలో మనల్ని సమర్థించేవారే కరువైనారు. ఈ టివు. అల్జీరియాలుమాత్రం ముసిలికన్నీళ్ళు కార్చాయనుకోండి.

తమిళనాడు కాంగ్రెస్ చీలికలు

బాగుంది వరస. ఈ మధ్య పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్‌లోకూడా యిదే బాగోగ రేగింది. కడకు ఎట్లనో తాత్కాలికంగా సర్దుబాటు జరిగినట్లుంది. కానీ మద్రాసు కాంగ్రెస్‌లో వ్యవహారం బాగా బెడిసింది

ఈ రోజు 3 తేది ప్రధాని ఇందిరమ్మ మద్రాసు పర్యటన ప్రారంభం కాబోయేముందుగా వారం పదిరోజులుగా మద్రాసు కాంగ్రెస్‌లోని సిండికేట్ వర్గం (కామరాజ్) వారికి; ఇండికేట్‌వర్గం (సి. సుబ్రహ్మణ్యం) వారికి వాగ్యుద్ధం రేగింది. బాహాబాహీ ప్రకటనలయుద్ధం సాగింది. కాంగ్రెస్‌వాళ్ళకే తగును యీ తన్నులాడుకోడాలు, తలకలబోసుకోడాలు.

కడకు తమిళనాడు కాంగ్రెస్‌లో మెజారిటీ సుబ్రహ్మణ్యం ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షతకు రాజీనామాయిచ్చి తప్పుకున్నారు.

ఆ మధ్య, తమిళనాడు కాంగ్రెస్‌లో కామరాజ్‌కు పట్టుసడలిందనే అన్పించింది కానీ, ఇప్పుడు కామరాజ్‌కే బలం వున్నట్లు అర్థమవుతున్నది. సుబ్రహ్మణ్యం రాజీనామా యిచ్చారు. అంతవరకు బాగానేవుంది. కానీ రాజీనామా యిస్తూ యిస్తూ కామరాజ్ పైతన ఆక్రోశమంతా వెళ్ళగక్కారు. మొన్నటి రాష్ట్రపతి ఎన్నికల సమరంలో ప్రధాని 'అంతరాత్మ' వాదనకు శ్రీ కామరాజ్ ఎదురుతిర్గి ఇందిరమ్మను దించేందుకు దక్షిణాది సర్దారు పదవి ఆశపెట్టారంటూ ఇందిరమ్మ తరపున వకాల్తీ వాదనచేశారు.

ఇందిరమ్మ గెల్చిన యుద్ధాన్ని ఇంకా పట్టుకుని సుబ్రహ్మణ్యంగారు సాగదీయడం, ప్రత్యేకించి ఆమె పర్యటన ముందు వెలిబిగా బయటపడడం హాస్యాస్పదంగానేవుంది. మొత్తానికి సిండికేట్– ఇండికేట్ రాజకీయాలు ఇంకా కాంగ్రెస్‌ను పట్టి పీడిస్తున్నట్లే వున్నాయి! మొత్తానికి ఇందిరమ్మగారి మద్రాసు పర్యటనలో ఎవరెవరి రంగులు ఎట్లా వుండబోతున్నాయో చూడాలి!

● దండిమక్ కోసం పెరుమాళ్ నిరాహారం 60 రోజులు దాటింది. వెంకటేశ్ 'పొట్టి శ్రీరాములు' కాదుకదా!

● ఒరిస్సా పర్కర్ల మధ్య జరిగిన కల్లకలో మొన్న పోలీస్ జరిపిన కాల్పుల్లో ఆరుగురు హరీఅన్నారు, మరో 60 మంది తీవ్రంగా గాయపడ్డారు.

——


## నెల్లూరుజిల్లా పౌరులకు హెచ్చరిక

ఇమిటేషన్ ప్రకటనలనుచూసి మోసపోకండి

మఫత్‌లాల్ గ్రూపుమిల్సు, మిల్లు వారలచే అనుమతి పొందిన

అథరైజ్డు టెక్స్‌టైల్ షోరూము

**DWARAKA**

నెల్లూరులో చంద్రభవన్ ప్రక్కన ద్వారక ఒక్కటి మాత్రమేనని గ్రహించండి. మీరు ధృవపరచుకోండి. అబద్ధపు ప్రచారములను చూచి మోసపోకండి. ఇచ్చటనే మఫత్‌లాల్‌గ్రూపు 11 మిల్లులలో తయారుకాబడిన అధునాతనమైన సమస్త వస్త్రములు మిల్లు రేట్లకు లభించును.

మావద్ద 85% టెరిసిఫ్లింగు వచ్చివున్నది. 100% Terene త్వరలో మీకు మావద్ద దొరకును.

Approved Textile Retail Shop DWARAKA


## స్వర్గీయ కలవకూరు వెంకటసుబ్బారెడ్డి

### ప్రథమవర్థంతి

కలవకూరు వెంకటసుబ్బారెడ్డి తన సోదరులను, భార్య బిడ్డలను, అశేషబంధు మిత్రులను వదలి స్వర్గవాసియై సంవత్సరమైంది. వారి ప్రథమవర్థంతి 7-10-69 తేది వుదయం 10 గంటలకు ముత్తుకూరు రోడ్డు 1-వ మైలువద్ద సమాధి తోటలో జరుగుతుంది.

అకాల మరణానికిగురైన ఆత్మీయునికివే మా జోహారులు.

—బంధుమిత్రులు.

## స్నేహాంజలి



మద్రాసులో నాలుగేళ్లక్రితం అకాలమృత్యువుకు లోనైన మరువరాని మిత్రుడు

**కీ. శే. సన్నపరెడ్డి శ్రీనివాసులరెడ్డి.**

ఆప్త మిత్రజన భవిష్యత్తును భవ్యమొనర్చే వారిమధుర స్నేహస్మృతివీచికలు ఎప్పుడూ మనసులో మెదల్తుంటాయి.

వారి సహచరబృందం తరపున

**మా శ్రద్ధాంజలి.**

సన్నపరెడ్డి రామనరెడ్డి, ఎం.ఎ.
బెట్టి కృష్ణారెడ్డి, బి.ఎ.

Edited, Printed and Published by N. Sree Ramamoorthy at the Zamin Ryot Press, 170. Thipparajuvari Street, Nellore, (A. P.)